మోదీ సర్కారును దెబ్బతీసే కుట్ర: బండి సంజయ్



హైదరాబాద్ పెన్ పవర్: విదేశీ శక్తుల ఆర్థిక సాయంతో.. కాక్రోచ్ పార్టీ, నేహా బోరా వంటి అరాచక శక్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తూ.. మోదీ సర్కార్‌ను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కరీంనగర్‌లో ఈ నెల 5న నిర్వహించే మహార్యాలీకి సంబంధించి ఆదివారం కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అరాచక శక్తుల కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో జరిగే పాదయాత్రలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, కరీంనగర్‌లో జరిగే ర్యాలీకి భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రానున్నారని వెల్లడించారు. అమిత్‌షా పాదయాత్రకు సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, హైదరాబాద్ పరిధిలో నలుగురు ఎంపీలు జనసమీకరణ చేస్తున్నారని వివరించారు.





స్థిరాస్తికి హైదరాబాద్ చిరునామా

ల్యాండ్ మాఫియా లేని నగరంగా తీర్చిదిద్దాలి

నరెడ్కో ప్రాపర్టీ షోలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:దేశంలో మోదీ నాయకత్వానికి ఎలాంటి గుర్తింపు ఉందో, దేశ స్థిరాస్తి(రియల్ ఎస్టేట్) రంగంలో హైదరాబాద్‌కు అదేస్థాయి గుర్తింపు ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నరెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) ఆధ్వర్యంలో మాదాపూర్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రాపర్టీ షో ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.'హైదరాబాద్‌ను ల్యాండ్ మాఫియా, భూకబ్జాలు లేని నగరంగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి కోసం స్థలాలు తీసుకొని అనంతరం కోర్టు లిటిగేషన్ల కారణంగా బిల్డర్లు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం, న్యాయస్థానాలు, నరెడ్కో సమన్వయంతో పరిష్కరించాలి. రియల్ ఎస్టేట్ రంగం ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించాలి. ఆయా ప్రాంతాల్లో చిన్న రియల్ ఎస్టేట్ సంస్థలను ప్రోత్సహించి కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని పెంచే బాధ్యతను నరెడ్కో తీసుకోవాలి. రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మందికి సేవలు అందించే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అన్నివిధాలా సహకారం అందజేస్తుంది.ఈ రోడ్డు పూర్తయితే రియల్ ఎస్టేట్ విస్తరణకు మహర్దశ పడుతుంది. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల రంగానికి పెద్దపీట వేస్తోంది. హైదరాబాద్ అనుసంధానతను పెంచేందుకు మూడు ప్రధాన బుల్లెట్ రైలు కారిడార్ల ప్రాథమిక పనులు సాగుతున్నాయి. వీటితో పాటు మెట్రో రెండో విడత పనులకు
-5 లో

హైదరాబాద్‌లో లేడీ కిలాడి: ఆన్‌లైన్‌లో చూసి చోరీలు.. అరెస్ట్ చేసిన పోలీసులు




- హైదరాబాద్‌లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న 25 ఏళ్ల యువతి అరెస్ట్
- బురఖా ధరించి, కట్టర్ మెషిన్‌తో తాళాలు పగలగొట్టి చోరీలు
- ఆన్‌లైన్ వీడియోలు చూసి దొంగతనం టెక్నిక్స్ నేర్చుకున్న నిందితురాలు
- సుమారు రూ. 70 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు స్వాధీనం
- ఆర్థిక ఇబ్బందుల వల్లే నేరాలకు పాల్పడినట్లు పోలీసుల వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసిరిన 25 ఏళ్ల యువతిని ఉప్పల్ జోన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ వీడియోలు చూసి దొంగతనం చేసే పద్ధతులు నేర్చుకుని, తనను ఎవరూ గుర్తుపట్టకుండా బురఖా ధరించి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితురాలి నుంచి సుమారు రూ. 70 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పాగ జయ (25) ఆర్థిక ఇబ్బందుల కారణంగా బీటెక్ మొదటి సంవత్సరంలోనే చదువు ఆపేసింది. 2023లో హైదరాబాద్‌కు వచ్చి, 2024లో వివాహం చేసుకుని న్యూ భరత్ నగర్ కాలనీలో నివసిస్తోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో దొంగతనాలను ఎంచుకుంది. ఇందుకోసం ఆన్‌లైన్ వీడియోల ద్వారా తాళాలు పగలగొట్టే పద్ధతులను నేర్చుకుంది.పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, తన గుర్తింపు బయటపడకుండా నల్లటి బురఖా, చేతికి గ్లౌజులు ధరించేది. బ్యాక్‌ప్యాక్‌లో హ్యాండ్ కటింగ్ మెషిన్ తీసుకెళ్లి, దానితో ఇంటి తాళాలు, బీరువాలు పగలగొట్టి బంగారం, వెండి, నగదు దోచుకెళ్లేది.అక్టోబర్ 26న ఉప్పల్‌లోని న్యూ భరత్ నగర్ కాలనీలో ఓ కుటుంబం గుడికి వెళ్లిన సమయంలో జయ వారి ఇంట్లో చోరీకి పాల్పడింది. మరుసటి రోజు ఇంటి యజమానులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, నల్లటి బురఖా, నీలం రంగు బ్యాక్‌ప్యాక్‌తో ఉన్న మహిళ కదలికలు అనుమానాస్పదంగా కనిపించాయి. దీని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఉప్పల్ పోలీసులు, మల్కాజ్‌గిరి సీసీఎస్ బృందం.. అక్టోబర్ 31న ఉప్పల్ ఎక్స్ రోడ్స్ వద్ద జయను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె ఐదు దొంగతనాలు చేసినట్లు అంగీకరించింది.నిందితురాలి నుంచి 560 గ్రాముల బంగారం, 1.5 కిలోల వెండి వస్తువులు, కొంత నగదు, ఒక ఐఫోన్ 17ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్, మేడిపల్లి, జగద్గిరిగుట్ట, భద్రాద్రి కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆమెపై కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. నిందితురాలిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించి, కేసుపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా కోర్టుల్లో న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 62 ఏళ్లు

- 61 నుంచి పెంచుతూ ప్రభుత్వ ఆర్డినెన్స్ జారీ
- ఈ ఏడాది మార్చి 31 నుంచే అమల్లోకి..
- పదవీ విరమణ చేసిన వారు.. తిరిగి విధుల్లో చేరేందుకూ అవకాశం

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో జిల్లా కోర్టుల్లోని అన్ని స్థాయుల న్యాయమూర్తుల పదవీ విరమణ వయసును 61 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు.. చట్ట సవరణ చేస్తూ అక్టోబరు 31న రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ నిర్ణయం 2026 మార్చి 31 నుంచే అమల్లోకి వచ్చినట్లు ఆర్డినెన్స్‌లో స్పష్టం చేశారు. 2021లో చేసిన చట్ట సవరణ ద్వారా న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 60 నుంచి 61 ఏళ్లకు పెంచారు. తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, తెలంగాణ హైకోర్టు సిఫార్సుల నేపథ్యంలో వయఃపరిమితిని మరో ఏడాది పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులకు కూడా ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ ద్వారా వెసులుబాటు కల్పించింది.2026 మార్చి 31 తర్వాత.. ఆర్డినెన్స్ గెజిట్‌లో ప్రచురితమైన తేదీకి ముందు పదవీ విరమణ చేసిన అధికారులకు 62 ఏళ్ల వయఃపరిమితి పెంపు ప్రయోజనం వర్తిస్తుంది. అయితే వారు తిరిగి న్యాయ విధుల్లో చేరాలంటే కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. "పదవీ విరమణ తర్వాత కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల్లో మరో ఉద్యోగం లేదా లాభదాయకమైన పదవిని చేపట్టి ఉండకూడదు. సంబంధిత అధికారి సామర్థ్యం, పనితీరును తెలంగాణ హైకోర్టు అంచనా వేస్తుంది. ఇప్పటికే పొందిన పదవీ విరమణ ప్రయోజనాలను వారు ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సి ఉంటుంది" అని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు.



రంగుమారిన వరద కాల్వ.. స్థానికుల ఆందోళన

ట్యాంకర్లతో విషరసాయనాలు పారబోసినట్లు గుర్తింపు



నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలోని నాగార్జునసాగర్ వరదకాల్వ నీరు ఉన్నట్టుండి రంగు మారడంతో స్థానిక జనం భయాందోళనలకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం తెల్లవారుజామున ట్యాంకర్లతో కాల్వలో రసాయనాలు పారబోసినట్లు గుర్తించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వరద కాల్వ ద్వారా నల్గొండ జిల్లాలోని ఎనిమిది మండలాలకు తాగు, సాగునీరు అందుతోంది. విష రసాయనాలు కాల్వలో కలవడంతో జలచరాలు చనిపోయి పైకి తేలాయి. సమాచారం అందుకున్న నీటిపారుదలశాఖ అధికారులు దాదాపు అర కిలోమీటరు ఉన్న కాల్వను పర్యవేక్షించారు. కోదాడ-జడ్చర్ల నేషనల్ హైవే సమీపంలోని కొత్తగూడెం నుంచి 15 మీటర్ల దూరంలో రసాయనాలు పారబోసినట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఈ మల్లయ్య తెలిపారు. దీంతో వరదకాల్వ వెంట గస్తీ పెంచి వివిధ ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ద్వారా ట్యాంకర్లను గుర్తించడానికి ప్రయత్నిస్తున్నామని పెద్దవూర ఎస్సై గోపాల్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ పెన్ పవర్:



12 ఏళ్లలో రికార్డులు సృష్టించిన రుంకు వైష్ణవి..



12 ఏళ్లకే కూచిపూడిలో..!

ప్రపంచ రికార్డుల సంచలనం..!

12 కిలోమీటర్లు.. ఆరు గంటల నిరంతర నృత్యం.. 12 ప్రపంచ రికార్డులు..



కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 1:

వయసు చిన్నదైనా.. సంకల్పం మాత్రం అసాధారణం. సాధారణంగా ఆటపాటలతో గడిపే బాల్యంలోనే నృత్యకళపై అపారమైన ఆసక్తిని పెంచుకుని, కఠోర సాధనతో అద్భుత విజయాలను అందుకున్న ఓ బాల నృత్య కళాకారిణి పలువురి ప్రశంసలు పొందింది.. కేవలం 12 ఏళ్ల వయసులోనే ఆరు గంటల పాటు ఎలాంటి విరామం లేకుండా 12 కిలోమీటర్ల మేర కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ఏకంగా 12 ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించింది బేబీ రుంకు వైష్ణవి. కళ పట్ల అంకితభావం.. భక్తితో కూడిన అభినయం.. అలుపెరుగని సాధనకు నిదర్శనంగా నిలిచిన ఈ అరుదైన ప్రదర్శనలో మరో విశేషం కూడా ఉంది.. 122 రకాల గణపతి భంగిమలు, 522 గణేశ గీతాలను మేళవిస్తూ రూపొందించిన నృత్యరూపకం ద్వారా వినాయకుడికి కళార్చన సమర్పించింది. చిన్నారి వయసుకు మించిన పట్టుదలతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది..

- 122 గణపతి భంగిమలు.. 522 గణేశ గీతాలతో వినూత్న ప్రదర్శన.. భక్తి, కళాతృష్ణకు ప్రతిరూపంగా రుంకు వైష్ణవి.!
- 12 ఏళ్లకే కూచిపూడిలో అసాధారణ ప్రతిభ చాటిన రుంకు వైష్ణవికి ప్రశంసల వర్షం..
- డాక్టర్ నామాని రవికుమార్ వద్ద ఏకాగ్రత, క్రమశిక్షణతో నృత్య శిక్షణ..
- ఆరు గంటల్లో 12 కిలోమీటర్ల దూరం నిరంతర నృత్య ప్రదర్శనతో 12 ప్రపంచ రికార్డులు..
- తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువు మార్గదర్శకత్వంతో అరుదైన ఘనత..
- కొంపల్లి కార్యక్రమంలో జనసేన ప్రముఖుల ప్రశంసలు, ఆశీస్సులు..


తల్లిదండ్రుల ప్రోత్సాహం.. గురువు మార్గదర్శకం..

జనసేన పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రుంకు సాయికృష్ణ, సాయికుమారి దంపతుల కుమార్తె అయిన చిన్నారి వైష్ణవి.. స్పందన నృత్యకేళి డ్యాన్స్ స్కూల్ వ్యవస్థాపకుడు, కొరియోగ్రాఫర్ డాక్టర్ నామాని రవికుమార్ వద్ద కూచిపూడిలో శిక్షణ పొందుతోంది. గురువు మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, నిరంతర అభ్యాసంతో తనలోని కళా నైపుణ్యానికి మరింత పదును పెట్టుకుంది.. కొంపల్లిలోని పీర్సన్ స్కూల్ వేదికగా నిర్వహించిన ఈ విశిష్ట కార్యక్రమానికి జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి, పార్టీ వైస్ ప్రెసిడెంట్, టీటీడీ బోర్డు సభ్యులు బి.మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్‌చార్జి నేమూరి శంకర్ గౌడ్, ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. చిన్నారి ప్రదర్శనను వీక్షించి అభినందించడం తోపాటు ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా రామ్ తాళ్లూరి, నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే ఇంతటి కఠినమైన నృత్య సాధనతో అరుదైన ఘనతలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.. కళ పట్ల వైష్ణవి చూపుతున్న అంకితభావం ఇతర బాలబాలికలకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు..



స్టేజిపై ప్రసంగంతో భావోద్వేగానికి లోనైన చిన్నారి..

ఈ విజయానికి కుటుంబ సభ్యుల ఆశీస్సులు కూడా ప్రధాన బలంగా నిలిచాయి. ముఖ్యంగా తన నానమ్మ, తాతయ్య రుంకు కళావతి, రాంబాబు కన్న కలను సాకారం చేస్తూ, ఈ ఘనత సాధించడం వైష్ణవి కుటుంబంలో ఆనందాన్ని నింపింది. అలాగే అమ్మమ్మ, తాతయ్య ఇజ్జడ రాంబాబు, రమణమ్మల ఆశీర్వాదంతోనే ఈ విజయం సాధ్యమైందని చిన్నారి భావోద్వేగ పూరితంగా వెల్లడించింది.. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన జనసేన నాయకులు అల్లాడి తనీష్, మచ్చ సుధాకర్, నందగిరి సతీష్‌కుమార్, తాటికొండ లిఖిత, మూల హరీష్ గౌడ్, కార్తీక్ నాయుడు, జీవన్, దుర్గాప్రసాద్, ప్రవీణ్, యేరుకొండ రాజు, కుప్ప శ్రీకాంత్ గౌడ్ తదితరులకు వైష్ణవి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. నృత్యమే ఊపిరిగా.. గణపయ్యపై భక్తినే ప్రేరణగా మలుచుకుని ముందుకు సాగుతున్న ఈ బాల కళాకారిణి ప్రయాణం నిజంగా ప్రశంసనీయం. పన్నెండేళ్ల ప్రాయంలోనే ఇంతటి సుదీర్ఘ ప్రదర్శనతో ప్రపంచ రికార్డుల మైలురాళ్లను అధిగమించిన వైష్ణవి.. భవిష్యత్తులో భారతీయ శాస్త్రీయ నృత్యకళకు మరింత గుర్తింపు తీసుకురావాలని కళాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



కిష్టారం గ్రామ పంచాయతీలో గ్రాడ్యుయేట్ మీజ ఓటరు నమోదు పరిశీలన కార్యక్రమం




హైదరాబాద్ పెన్ పవర్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం, కిష్టారం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ కొరస రామకృష్ణ.ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ మీజ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని నేడు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ స్వయంగా పరిశీలించి, ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ విలువైన సందేశాన్ని అందించారు.

ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ మీజ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడటమే గ్రోవీ-గోల్డెన్ అవర్ పథకం లక్ష్యం

గోల్డెన్ అవర్‌లో సత్వర వైద్యం అందించాలి -- మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్



హైదరాబాద్ పెన్ పవర్: రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించి విలువైన ప్రాణాలను కాపాడటమే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రోవీ-గోల్డెన్ అవర్ పథకం ప్రధాన లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ తెలిపారు.

ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.

ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు ఏడు రోజులపాటు నగదు రహిత వైద్య చికిత్స అందించే అవకాశం ఉందన్నారు. అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చే వారికి రహ్-వీర్ (గుడ్ సమారిటన్) పథకం ద్వారా చట్టపరమైన రక్షణతో పాటు అర్హులకు రూ.25 వేల ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం అందించే నిబంధన ఉందని వివరించారు.

ప్రమాదాలు జరిగినప్పుడు వీడియోలు తీస్తూ ప్రేక్షకులుగా ఉండకుండా బాధితులకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. గ్రోవీ-గోల్డెన్ అవర్ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.

విద్యానగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంజన్ రెడ్డి చొరవ

మంచినీటి సరఫరా, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి అధికారులకు సూచనలు



హైదరాబాద్ పెన్ పవర్: వనపర్తి పట్టణంలోని 9వ వార్డు విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవ చూపారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఆయన స్వయంగా పర్యటించి మంచినీటి సరఫరా, మురుగు కాలువలు, పారిశుధ్య సమస్యలను పరిశీలించారు.

ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ భాస్కర్‌తో ఫోన్‌లో మాట్లాడి మిషన్ భగీరథ ద్వారా కాలనీకి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.గతంలో కాలనీలో రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేసిన నిరంజన్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.

అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, భేదాడి అనిత కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థిరాస్తికి హైదరాబాద్ చిరునామా

-3 పేజి తరువాయి

కేంద్రం పూర్తి సానుకూలంగా ఉంది' అని తెలిపారు. అనంతరం ప్రాపర్టీ షోలో ఉత్తమ స్టాల్స్ ఏర్పాటు చేసిన పలు సంస్థలకు కిషన్‌రెడ్డి అవార్డులు అందజేశారు. నరెడ్కో నెక్ట్స్ జెన్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, తెలంగాణ అధ్యక్షుడు కె.శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్.వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు కాళీప్రసాద్ దామెర, కె.గోపాలకృష్ణ, సభ్యులు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలి మరణం బాధాకరం,

సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆర్థిక సాయం,



హైదరాబాద్ పెన్ పవర్: చేగుంట పట్టణం, గ్రామ పంచాయతీలో సుమారు 25 నుంచి 30 సంవత్సరాలుగా సఫాయి కార్మికురాలిగా సేవలందించిన, సిరిగోజి పోచమ్మ శనివారం మృతి చెందారు, వారి అంత్యక్రియల నిమిత్తం ఆదివారం చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఆర్థిక సహాయం అందించారు, అనంతరం మృతురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్, స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫీ, పాలకవర్గ ప్రతినిధులు, సర్పంచ్ మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు చేగుంట పట్టణంలో పరిశుభ్రత కోసం పోచమ్మ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు; పంచాయతీలో విధులు నిర్వర్తించే సిబ్బందికి, కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చినా పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుండి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు; పోచమ్మ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీ, చేగుంట మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, వార్డు సభ్యులు తలారి నాగరాణి లింగం, కట్ట శివలక్ష్మి శ్రీనివాస్, షేక్ ఆరిఫ్, మాదాసు సరస్వతి, శశి, ఆకుల సుఖేందర్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్సులో ఉన్న ట్రాక్టర్లను లీజు పేరుతో రైతులను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు



ప్రధాన నిందితుడితో పాటు 4 గురు స్థానిక ఏజెంట్ల అరెస్ట్
మహారాష్ట్రకు అక్రమంగా తరలించిన రూ 40 లక్షల విలువచేసే 6 ట్రాక్టర్ల స్వాధీనం
నిందితులపై ఇంద్రవెల్లి, ఉట్నూర్, తాంసి, బేల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు.
రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ట్రాక్టర్లను తరలిస్తున్న ముఠా
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

హైదరాబాద్ పెన్ పవర్: ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని రైతులను లక్ష్యంగా చేసుకుని, లీజు పేరుతో నమ్మించి ట్రాక్టర్లను మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, ప్రధాన నిందితుడితో పాటు 4 గురు స్థానిక ఏజెంట్లను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు.వివరాలలో మహారాష్ట్రలోని అమరావతి జిల్లాకు చెందిన యోగేష్ పాటిల్, సోహెల్ రెహాన్, ఆసిఫ్ అనే ముగ్గురు వ్యక్తులు, మరో ఇద్దరు పీతాంబర్, అంబరావు లతో కలిసి ముఠాగా ఏర్పడి ఆదిలాబాద్ జిల్లాలోని ఫైనాన్స్ ట్రాక్టర్ యజమానులను లక్ష్యంగా చేసుకున్నారు. ట్రాక్టర్లపై ఉన్న ఫైనాన్స్ బకాయిలను తామే చెల్లిస్తామని నమ్మించి, లీజు ప్రాతిపదికన ట్రాక్టర్లను తీసుకుని మహారాష్ట్రకు తరలించారు.ఈ విధంగా ఇంద్రవెల్లి మండలంలో 4, బేలా మండలంలో 3, ఉట్నూర్ మండలంలో 1, తాంసి మండలంలో 1 ట్రాక్టర్ చొప్పున మొత్తం 9 ట్రాక్టర్లను తరలించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

ఈ ముఠాకు స్థానికంగా కొందరు వ్యక్తులు సహకరిస్తూ రైతులను నమ్మించి ట్రాక్టర్లను అప్పగించేలా చేశారు. ఇందుకు గాను ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10,000 చొప్పున కమిషన్ తీసుకున్నట్లు గుర్తించారు.విశ్వసనీయ సమాచారంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒక బృందం మహారాష్ట్రలోని అమరావతికి వెళ్లి 5 ట్రాక్టర్లను, మరో బృందం చిక్లీ ప్రాంతంలో ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుంది. మొత్తం 6 ట్రాక్టర్లను రికవరీ చేసి, ఈ మోసానికి పాల్పడిన ప్రధాన నిందితుడు యోగేష్ పాటిల్‌తో పాటు స్థానికంగా సహకరించిన నలుగురిని అరెస్ట్ చేశారు.

అరెస్ట్ అయిన నిందితులు:

1. యోగేష్ పాటిల్ -- అమరావతి, మహారాష్ట్ర.
2. కుమ్మరి శ్యామ్ రావు -- ఇంద్రవెల్లి.
3. వాగుమారి కేశవ్ -- ఇంద్రవెల్లి.
4. పీతాంబర్ , గట్టేపల్లి ఇంద్రవెల్లి మండలం.
5. అంబరావ్, నర్సాపూర్ ఉట్నూరు మండలం.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు:

- జాన్ డీర్ -- 2
- స్వరాజ్ -- 2
- మహీంద్రా -- 1
- పవర్ ట్రాక్ -- 1

ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్న ట్రాక్టర్ యజమానులు లీజు పేరుతో వచ్చే గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి తమ వాహనాలను అప్పగించవద్దని ఎస్పీ సూచించారు. ఫైనాన్స్ బకాయిలు చెల్లిస్తామని చెప్పే వ్యక్తుల వివరాలను పూర్తిగా పరిశీలించాలని, ఇలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో అమాయక రైతులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని వారికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్,ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బజార్హత్నూరులో కొమరం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి జి నగేష్ గారు.



హైదరాబాద్ పెన్ పవర్: రోజు బజార్హత్నూర్ మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవం జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల్లో చైతన్యం తెచ్చిన కొమరం భీమ్ నూతన విగ్రహాన్ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ జి నగేష్ గారు ఆవిష్కరించారు. గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో ఆటపాటలతో ఆడుతూ పాడుతూ ఎంపీ గారిని ఆహ్వానం పలికి విగ్రహావిష్కరణ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ గారు మాట్లాడుతూ కుమరం భీం స్ఫూర్తితో అందరూ కలసి కట్టుగా ముందుకు వెళదామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, మాజీ రైల్వే బోర్డు మెంబర్ గుండ్ల వెంకట రమణ, ఇచ్చోడ సర్పంచ్ జలై జాకు, నాయకులు అల్కా గణేష్, పాక్స్ చైర్మెన్ వెంకన్న, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, నానం రమణ తో పాటు మండల ఆదివాసి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.లి

కన్నుల పండుగగా కోట వెంకటకృష్ణ మేనకోడలు, డాక్టర్ శ్వేతాంజలి-డాక్టర్ కృష్ణ సాయి నిశ్చయ తాంబూలాల వేడుక

వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

హైదరాబాద్ పెన్ పవర్: మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ – విజయశాంతి దంపతుల మేనకోడలు,గోరిజాల సాంబశివరావు పద్మజ దంపతుల కుమార్తె డాక్టర్ శ్వేతాంజలి,డాక్టర్ కృష్ణసాయిల నిశ్చయ తాంబూలాల వేడుక ఆదివారం దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో కన్నుల పండువగా, ఘనంగా జరిగింది.ఈ వేడుకకు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం హాజరై,కాబోయే నూతన వధూవరులు డాక్టర్ శ్వేతాంజలి,డాక్టర్ కృష్ణసాయిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, బొమ్మ కంటి హరిబాబు, ఐతం ప్రసాద్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ రామ్ లీలా మైదానం భారీ ర్యాలీకి పాదయాత్రగా ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు



హైదరాబాద్ పెన్ పవర్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివెళ్లారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి రామ్ లీలా మైదానం వరకు పాదయాత్రగా బయలుదేరారు.ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో మాజీ డీసీసీ అధ్యక్షులు లిసాజీద్ ఖాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ లిబోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ భారీ ర్యాలీలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలతో ఉత్సాహంగా పాదయాత్రగా ముందుకు సాగుతూ ర్యాలీలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు.కాంగ్రెస్ పార్టీ ఐక్యతను, నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషిని చాటిచెప్పేలా ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

క్రీడా మైదానాల్లో విద్యార్థుల ప్రతిభకు పరీక్ష!

చింతకాని మండలస్థాయి క్రీడా పోటీలకు రంగం సిద్ధం
బాలికలకు కొదుమూరులో.. బాలురకు లచ్చగూడెంలో పోటీలు

హైదరాబాద్ పెన్ పవర్: చింతకాని: విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, జిల్లా స్థాయి పోటీలకు ప్రతిభావంతులను ఎంపిక చేయడమే లక్ష్యంగా చింతకాని మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు 2026--27 నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సమన్వయంతో ఈ పోటీలు జరగనున్నాయి.బాలికల విభాగంలో నవంబర్ 2వ తేదీన కొదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బాలుర విభాగంలో నవంబర్ 3వ తేదీన లచ్చగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో విద్యార్థులు పోటీపడనున్నారు.మండలంలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సమిష్టి భావన, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థుల జట్లను ముందుగానే సిద్ధం చేసి, నిర్ణీత సమయానికి పోటీ ప్రాంగణాలకు తీసుకురావాలని కోరారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ రామారావు, ఎస్ఐ, వైద్యాధికారి, కొదుమూరు, లచ్చగూడెం గ్రామాల సర్పంచులు, డిసిఇబి కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వరరావు తదితరులు హాజరుకానున్నారు.ఇట్లు.. మండలస్థాయి క్రీడా నిర్వహణ కమిటీ, చింతకాని.

నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి -- చిరంజీవి



హైదరాబాద్ పెన్ పవర్: పేద, మధ్యతరగతి ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి అన్నారు.రైస్ డిపోల ద్వారా పేదలకు అందాల్సిన బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని, కొన్ని చోట్ల రైస్ డిపోలను బ్లాక్ మార్కెట్‌కు కేంద్రాలుగా మారుస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో రూ.1,500 నుంచి రూ.2,500 వరకు ధరలు పెంచి విక్రయిస్తున్నారనే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పప్పులు, ఉప్పు, మంచి నూనె, వంట సరుకులు సహా ఇతర నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, రైస్ డిపోలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను డిమాండ్ చేశారు.

ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసర వస్తువులు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని చిరంజీవి కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రాయల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

మంత్రి సొంత మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం

- చిన్నంబావి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి హస్నోదిన్



హైదరాబాద్ పెన్ పవర్: చిన్నంబావి మండలాన్ని తక్షణమె కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని చిన్నంబావి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి హస్నోదిన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి సొంత మండలమైన చిన్నంబావిని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, మంత్రి తన సొంత నియోజకవర్గ రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇస్తూ సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే నేడు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని చిన్నంబావి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి హస్నోదిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

ఢిల్లీ తెలంగాణ భవన్‌లో 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్ పెన్ పవర్: ఢిల్లీ తెలంగాణ భవన్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో పాల్గొన్నారు.రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.వలిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు.నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్



హైదరాబాద్ పెన్ పవర్: చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలాన్ని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇస్తూ సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే నేడు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్ ఈ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు.

అనగాని సూరమ్మ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకుల నివాళులు



హైదరాబాద్ పెన్ పవర్: చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన అనగాని సూరమ్మ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూరమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, సామినేని అప్పారావు,వంకాయలపాటి సత్యనారాయణ, తన్నీరు పాపయ్య, తోటకూరి వెంకట నరసయ్య,తాత శీను, అనగాని కృష్ణ, బయ్యరు రామ్మూర్తి, అనగాని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కోటి ఆదినారాయణ కి మాజీ ఎంపీ నామ, లింగాల ఘన నివాళి

దీ=నా యువ నాయకులు తాళ్లూరి హరీష్ బాబు కుటుంబ సభ్యులకు పరామర్శ



హైదరాబాద్ పెన్ పవర్: ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు తాళ్లూరి హరిష్ బాబు తాతయ్య కోటి ఆదినారాయణ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే కాగా ఆదివారం నాడు ఉదయం మధిర పట్టణం లోని టీచర్స్ కాలనీ నందు వారి నివాసానికి ఖమ్మం మాజీ ఎంపీ, బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు లింగాల కమల్ రాజు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన ఆదినారాయణ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు కోటి మధుసూదన్ రావు తాళ్లూరి మల్లేశ్వరరావు పార్టీ నాయకులు రావూరి శ్రీనివాసరావు మహదేవాపురం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు కోటారి రాఘవరావు గొడ్డేటి మాధవరావు , వాకాదని కోటి రాయిడి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దెందుకూర్రూాజూ చైర్మన్ కోటా వెంకటకృష్ణ మేనకోడలు శ్వేతాంజలి,కృష్ణ సాయిల వివాహ నిశ్చయ తాంబూల వేడుకలు లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



హైదరాబాద్ పెన్ పవర్: మధిర మండల మాజీ అధ్యక్షుడుసూరంశెట్టి కషార్ మాజీ జడ్పీటీసీ సూరంశెట్టి నాగభూషణం , మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ , బొమ్మకంటి హరిబాబు , కరివేద రాంబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ ,భరత్ విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి ,చిలుకూరు గ్రామ సర్పంచ్ కుక్కమల్ల సునీల్ , మండల పార్టీ నాయకులు నరేడ్ల వెంకటరెడ్డి ,రావిరాలసత్యనారాయణ చాపలమడుగు జీవరత్నం , పుట్టా పుల్లారావు నన్నెబోయిన గంగరాజు మట్టూరి దుర్గ , పరిమి బెంజిమెన్ తదితరులు పాల్గొని వధూవరుల వైవాహిక జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు

చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం

పీయూ విద్యార్థి నాయకుడు చక్కెర పవన్ కుమార్



హైదరాబాద్ పెన్ పవర్: :చిన్నంబావి మండలాన్ని తక్షణమ కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని పాలమూరు యూనివర్సిటీ భారత రాష్ట్ర సమితి సీనియర్ విద్యార్థి నాయకులు చక్కెర పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి సొంత మండలమైన చిన్నంబావిని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, మంత్రి తన నియోజకవర్గ రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇస్తూ సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే ఈరోజు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని పియు చక్కెర పవన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

మనసున్న మహారాజుఅయంగల సిద్ధమ్మ సత్యనారాయణ,

- తన సొంత గ్రామానికి అండగా నిలుస్తున్న,
- పేదరికాన్ని జేయించి ఉన్నంత స్థాయికి సత్యనారాయణ,
- మంచి మనసున్న మహారాజు,
- పేదరికం గురించి తెలిసిన వ్యక్తి పేదరికం జేయించి పేదరిక కుటుంబాలకు అండగా నిలుస్తున్న సత్యమన్న



హైదరాబాద్ పెన్ పవర్: ఆయంగల సిద్ధమ్మ సత్యనారాయణ జీవిత చరితం, చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో పుట్టి, అదే ఊరి ప్రభుత్వ బడిలో చదువుకున్న వ్యక్తి ఆయంగల సత్యనారాయణ,చిన్నప్పుడు పేదరికాన్ని, ఆకలి బాధను దగ్గరగా చూసిన మనిషి. కాళ్లకు చెప్పులు లేకుండా బడికి వెళ్లిన రోజులను ఇప్పటికీ మర్చిపోలేదు.కష్టపడి పైకి వచ్చి, ఈ రోజు హైదరాబాద్ లో పెద్ద కాంట్రాక్టర్ గా ఎదిగారు. అక్కడ ఎంత ఎత్తుకు ఎదిగినా, తన సొంత గ్రామాన్ని, తాను చదివిన బడిని మాత్రం మర్చిపోలేదు."నా సొంత గ్రామానికి ఏదో చేయాలి" అనే తపనే ఆయనను మళ్లీ ఊరికి రప్పించింది.అందుకే సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. పిల్లలకు కడుపు నిండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

డబ్బు సంపాదించడం గొప్ప కాదు, సంపాదించిన దాంట్లో నాలుగు రూపాయలు సొంత ఊరికి పెట్టడమే నిజమైన గొప్పతనం అని నిరూపించారు.సొంత ఊరిపై ఇంత ప్రేమ, ఇంత మంచి మనసు ఉన్న సత్యనారాయణ సేవలు మరువలేనివి. ఇలాంటి వ్యక్తులు ఉన్నందుకే గ్రామాలకు ఇంకా మానవత్వం మిగిలి ఉంది. వారు ఎల్లప్పుడూ కుటుంబంతో సంతోషంగా ఆయురారోగ్యంగా ఉంటూ మరెన్నో సేవలు చేయాలని చందాయ పేట గ్రామ ప్రజల తరపున గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి కోరారు,

నేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ మండల సమితి

- ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు



హైదరాబాద్ పెన్ పవర్: చింతకాని: మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చింతకాని మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రేపు అనగా సోమవారం ఉదయం 10:30 గంటలకు చింతకాని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,వృద్ధాప్య పింఛను రూ.4 వేల వికలాంగులకు రూ.6 వేలకు పెంచాలని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన కుటుంబాలన్నింటికీ వర్తింపజేయాలని కోరారు.గతంలో మంజూరైన 155 దళిత కుటుంబాలకు దళితబంధు నిధులు విడుదల చేయాలని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని,మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 అందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని,పేదలకు తొమ్మిది రకాల నిత్యావసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి 12 కిలోల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని, వెంకటాయపాలెం నుంచి కొదుమూరు వరకు మంజూరైన 100 అడుగుల రహదారిని 50 అడుగులకు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ ధర్నాలో రైతులు, వ్యవసాయ కార్మికులు,మహిళలు, విద్యార్థులు,పార్టీ సభ్యులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాములి

ఇబ్రహీంపట్నంలో ఓపెన్ వర్సిటీ విద్యార్థులకు ఓరియంటేషన్



ఇబ్రహీంపట్నం, పెన్ పవర్ (నవంబర్ 1): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో ఆదివారం విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతి నిర్వహించారు. కోఆర్డినేటర్ డా. ఇ.శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ డీఎస్ఎస్ఆర్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కౌన్సెలర్లు శ్రీనివాసాచారి, సైదిరెడ్డి, బుచ్చయ్య, శ్రీనయ్య, జి. రాములు, భాగ్యలక్ష్మి, సింహయ్య, డా.తోట రాములు విద్యార్థులకు కోర్సు విధానం, పాఠ్య సామగ్రి, అసైన్‌మెంట్లు, పరీక్షల విధానంపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ఎస్. రాధిక విద్యార్థులకు, కౌన్సెలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య, వయసుతో సంబంధం లేకుండా చదువుకునే అవకాశం, ఉద్యోగం, ఇంటి బాధ్యతలతో పాటు చదువు కొనసాగించే వెసులుబాటు ఓపెన్ యూనివర్సిటీలో ఉందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీహరి, ఆఫీస్ సబార్డినేట్ డి. సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మా గోడు వినండి సారూ

- **రేకుల ఇళ్లలోనే నిరుపేదల జీవనం.. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూపులు!**
- **ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కోసం నిరీక్షణ.. ఇప్పటికైనా మంజూరు చేయాలని వేడుకోలు**




తమ రేకుల ఇంటి పరిస్థితిని చూపుతున్న బాధితులు

గార్ల, పెన్ పవర్, నవంబర్:1 సొంతింటి కల నెరవేరక ఉన్న ఇల్లు కూలిపోయి తాత్కాలికంగా రేకులు తో గుడిసెలు ఏర్పాటు చేసుకొని కాలం వెళ్లదీస్తున్న నిరుపేద కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ బజార్ కు చెందిన జనగాం భారతమ్మ కొత్త మల్లికాంబ గత 50 సంవత్సరాలుగా జీవిస్తున్నారు ఇల్లు కూలిపోవడంతో ఆర్థిక స్తోమత లేక సొంత ఇల్లు నిర్మించుకోలేక రేకులతో ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నివాసంలో కాలం వెళ్లదీస్తున్నారు వర్షం వస్తే ఇల్లు కారుతూ.. ఎండాకాలంలో వేడికి తట్టుకోలేక. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పిల్లాపాపలతో జీవనం సాగిస్తున్నారు.గత ప్రభుత్వం పాలన నుండి ఇప్పటివరకు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నామనితెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తోనైనా తమకు కూడా ఇల్లు మంజూరవుతుందని ఆశలు పెట్టుకున్న ఇంతవరకు ఇల్లు మంజూరు కాలేదని కనీసం ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు తమ పరిస్థితిని పరిశీలించి రేకుల ఇళ్ల నుంచి విముక్తి కల్పించి సొంతింటి కలను నెరవేర్చాలని వేడుకుంటున్నారు.

హయత్‌నగర్‌లో దయ ఓల్డ్ ఏజ్ హోమ్, రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభం

వృద్ధులు, అభాగ్యులకు సేవలందించాలి: చెరుకు సుధాకర్





ఎల్బీనగర్, పెన్ పవర్, నవంబర్ 1:
హైదరాబాద్ హయత్‌నగర్‌లోని జనగామ మానస నేతృత్వంలో రూపుదిద్దుకున్న దయ ఓల్డ్ ఏజ్ హోమ్ మరియు రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు డాక్టర్ చెరుకు సుధాకర్... తెలంగాణ కల్లు గీత పారిశ్రామిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కేంద్రాల ద్వారా అనేక సేవలు అవసరమని, ప్రాధాన్యతను వివరించారు. కేంద్రంలో చికిత్స పొందుతున్న మెనింజైటిస్ అనంతర సమస్యలతో పాటు క్రేనియోటమీ శస్త్రచికిత్స తర్వాత కోలుకుంటున్న యువతిని పరామర్శించి, ఆమెకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వైద్య సేవల కొనసాగింపుపై పలు సూచనలు చేశారు. వృద్ధులు, అనాథలు, అభాగ్యులు ఎవరూ దయనీయ పరిస్థితుల్లో ఉండకుండా ఈ కేంద్రం ద్వారా నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మభిక్షం కుమారుడు బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, జనగామ మానస కుటుంబ సభ్యులు, ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

కుమ్మరి వృత్తిదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ సోమయ్య

గార్ల, పెన్ పవర్, నవంబర్: 1: తరతరాలుగా కుమ్మరి వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, కుమ్మరి సామాజిక వర్గాన్ని బీసీ-ఏలో చేర్చాలని కుమ్మర్ల సంఘం జిల్లా నాయకులు అలవాల శ్రీనివాస్, సముద్రాల సోమయ్య,లు డిమాండ్ చేశారు. ఆదివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కుమ్మర్ల అభ్యున్నతి కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 ఏళ్లు నిండిన వృత్తిదారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలనికోరారు. ముత్యాలమ్మ ఆలయాల్లో ప్రథమ పూజ నిర్వహించే కుమ్మరులకు గౌరవ వేతనం చెల్లించాలని, వృత్తిని కొనసాగించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడంతో పాటు ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అలవాల ఉపేందర్, కొత్తపెల్లి రమేష్ఏదునూరు కుమార్ స్వామి, తాళ్లూరి రవీందర్, దరిపెల్లి నాగేశ్వరరావు, ధూపాటి జనార్ధన్, తాళ్లూరి అలవాల వీరన్న, బాడిష రాంబాబు, లక్ష్మి, లాలమ్మ, శ్రీనివాస్, మల్లి కంటి శ్రీనివాస్, సిలువేరి శ్రీకాంత్, రమణ, మల్లికాంబ, సురేష్, మల్లయ్య, ఐలయ్య అలవాల క్రాంతి కుమార్, మహేష్, రావుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా ఖమ్మం జిల్లా నుంచి నాలుగు మండలాల అధ్యక్షుల పాల్గొనడం



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 1 :ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నా, ర్యాలీలో ఖమ్మం జిల్లాకు చెందిన నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఓట్ల తొలగింపును నిరసిస్తూ ఓట్ బచావ దేశ్ బచావో నినాదంతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, నేలకొండపల్లి మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు కొప్పుల అశోక్, కూసుమంచి మండల అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో ఈ నాయకులు ఢిల్లీకి చేరుకుని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓట్ల తొలగింపు అంశంపై తమ నిరసనను తెలియజేస్తూ పార్టీ నిర్వహించిన ర్యాలీలో భాగస్వాములయ్యారు.ఖ

ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ పార్టీ ఆస్తులు కావు

- **అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి**
- **ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లలో రాజకీయ వివక్ష తగదు**
- **సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఉన్నం రంగారావు**



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 1 : ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ పార్టీ ఆస్తులు కావని, ప్రజాధనంతో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఏ ఒక్క పార్టీకి గుత్తాధిపత్యం లేదని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఉన్నం రంగారావు అన్నారు. అర్హులైన పేదలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు.ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్‌లో ఉన్న సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ, చేనేత కార్మికుల పెన్షన్లను అర్హులైన వారందరికీ వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యక్రమాలను అధికార పార్టీ కార్యక్రమాలుగా మార్చడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం కల్పించాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో వివక్షకు స్వస్తి పలకాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేడికంటి వెంకటరెడ్డి, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, వెంపటి సురేందర్, ఎడ్లపల్లి శంకరయ్య, బూర నాగేశ్వరరావు, భానోత్ రామ్‌కోటి, పాల్తియా శ్రీను, స్థానిక కౌన్సిలర్లు దండి రంగారావు, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గార్లకు చేరిన వేంకటేశ్వరస్వామి

స్వామి దర్శన భాగ్యంతో పులకించిన భక్తులు



స్వామివారిని పురవీధుల్లో దర్శించుకుంటున్న భక్తులు

గార్ల, పెన్ పవర్, నవంబర్: 1 గార్ల మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వర స్వామివారు బ్రహ్మోత్సవాలను ముగించుకొని ఆదివారం రాత్రి గార్లకు చేరుకున్నారు. వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి గోదాదేవి సమేత ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి మేళతాళాల నడుమ గార్ల పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. స్వామివారిని గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దంపతులు పార్వతీహతిరం నాయక్ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయానికి చేర్చారు. ఊరేగింపులో భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల అనంతరం ఉత్సవ విగ్రహాలను గార్లలోని దేవాలయానికి తరలించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ అర్చకులు అచ్చుతాచార్య తెలిపారు. ఈ కార్యక్ర మంలో మర్రిగూడెం ఆలయ ఈఓ సత్యనారా యణ, చైర్మన్ అజ్మీరా బన్సలాల్ వైస్ చైర్మన్ అర్జునా టీటీడీ ధర్మ ప్రచార కమిటీ సభ్యులు రాములు నాయక్ అర్చకులు అచ్చుతాచార్యులు, గోవిందాచార్యులు, పుల్లఖండం రమేష్ బాబు, పరుచూరి కుటుం బరావు, కట్ట రమేష్ సత్యం, కోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో జగన్ రోడ్ షో..
పోలింగ్ వేళ హైడ్రామాపై టీడీపీ అభ్యంతరాలు



పులివెందుల మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలింగ్ జరుగుతున్న సమయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ రోడ్డుపైకి రావడం.. భారీ వాహనాలతో ర్యాలీగా వెళ్లడం ఇప్పుడు రాజకీయ వివాదానికి దారితీసింది. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నప్పుడు ఈ తరహా వ్యవహారాలకు ఎలా అనుమతి ఇస్తారంటూ కూటమి నేతలు ప్రశ్నిస్తున్నారు. జగన్ పర్యటనను ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపే చర్యగా టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

పులివెందులలో తొలిసారిగా ఎన్నికలు ప్రశాంతంగా.. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కూటమి నేతలు చెబుతున్నారు. అయితే ఈ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే వైసీపీ నేతల వ్యవహారశైలిపై టీడీపీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. నామినేషన్ల దశ నుంచే ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని.. ఇప్పుడు పోలింగ్ రోజున కూడా వివాదాలకు తెరలేపుతున్నారని ఆరోపిస్తున్నారు.

జగన్ పులివెందులకు చేరుకోవడానికి ముందే హెలికాప్టర్ ల్యాండింగ్ అంశం వివాదాస్పదమైంది. అనుకున్న సమయానికి కంటే ముందే వచ్చి జగన్ రచ్చ చేశారని అంటున్నారు.. దీంతో నిబంధనల ప్రకారం ల్యాండింగ్ విషయంలో వివాదమైంది. టైం పాటించకుండా అధికారులను కంగారుపెట్టిన జగన్ తీరు తీవ్ర వివాదమైంది. హెలికాప్టర్ కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టి నానా హంగామా సృష్టించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. చివరకు అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. జగన్ సమయపాలన పాటించకపోవడమే ఈ వివాదానికి కారణమని అంటున్నారు.మరోవైపు జగన్ పులివెందులలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా చేసిన హంగామా తీవ్ర వివాదమైందని టీడీపీ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో భారీ వాహనాలతో ర్యాలీగా వెళ్లడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తనను అడ్డుకుంటున్నారంటూ ఆరోపణలు చేస్తూనే మరోవైపు కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు కూటమి వర్గాలు చెబుతున్నాయి. ఇక పోలింగ్‌కు ముందు పులివెందులలో వాహనాలు దగ్ధమైన ఘటన కూడా రాజకీయ దుమారం రేపింది. మూడు కార్లు, పది ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్‌ను వైసీపీ నేతలు దగ్ధం చేసినట్లు కూటమి నేతలు ఆరోపిస్తున్నారు.నామినేషన్ల దశ నుంచి పులివెందులలో వైసీపీ నేతలు ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్ల విషయంలోనూ ఇరు పార్టీల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. వైసీపీ కార్యకర్తలు గొడవలకు కారణమవుతున్నారని టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. హింసను ప్రేరేపించేలా ఎవరైనా వ్యవహరించినా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికే పులివెందులలో వైసీపీ కార్యకర్తల రాళ్లదాడులు, తోపులాటలతో బీభత్సం సృష్టించారని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. సుమారు వెయ్యి మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ దూకుడుతో ఎన్నికల ప్రక్రియకు భంగం కలగుతోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

పులివెందుల ఎన్నికలు ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకే ముప్పు తెచ్చిపెట్టాయని టీడీపీ నేతలు అంటున్నారు. జగన్ పర్యటన, హెలికాప్టర్ ల్యాండింగ్ వివాదం.. ర్యాలీ, వాహనాల దహనం, పోలింగ్ ఏజెంట్లపై ఆరోపణలతో ఇలా వరుస పరిణామాలు ఎన్నికల వేడిని మరింత పెంచాయి. ఈ వ్యవహారంపై ఎస్ఈసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? వైసీపీ ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై చర్యలు ఎలా ఉండబోతున్నాయన్నది వేచి చూడాలి.

ఓటు వేయకుండా నేలపై కూర్చొని జగన్ నిరసన..
పులివెందులలో నాటకీయ పరిణామాలు



వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో అనూహ్యమైన రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పులివెందుల మున్సిపల్ ఎన్నికల వేళ జగన్ తీసుకున్న సంచలన నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఆయన తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి నిరాకరించడమే కాకుండా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయం ఎదుట నేలపై కూర్చొని నిరసనకు దిగడం సంచలనమైంది.

ఎన్నికల ప్రక్రియలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని.. వైఎస్సార్‌సీపీకి చెందిన పోలింగ్ ఏజెంట్లను భయభ్రాంతులకు గురిచేసి బయటకు పంపించేశారని జగన్ ఆరోపించారు. అధికార కూటమి నేతలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలోనే మాజీ ముఖ్యమంత్రికే ఈ పరిస్థితి ఎదురైతే రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని.. వెంటనే ప్రభావిత వార్డుల్లో రీపోలింగ్ నిర్వహించాలని ఆర్వోను డిమాండ్ చేశారు.

ఆర్వో ఆఫీస్ ముందు నేలపై బైఠాయించిన జగన్ ఈ సందర్భంగా ఊహించని ప్రకటన చేశారు. ఈ ఎన్నికల్లో తాను ఓటు వేయబోనని స్పష్టం చేశారు. “ఎన్నికలు ధర్మబద్ధంగా.. న్యాయబద్ధంగా జరిగేలా రీపోలింగ్ నిర్వహిస్తేనే నేను వచ్చి ఓటు వేస్తాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో నేను వెళ్లి ప్రశాంతంగా ఓటు వేస్తే ఎన్నికల ప్రక్రియ అంతా సవ్యంగా సాగుతోందనే తప్పు సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయి. అందుకే ఈ అన్యాయాన్ని నిరసిస్తూ ఓటుకు దూరంగా ఉంటున్నాను” అని ఆయన పేర్కొన్నారు.ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు తన సొంత నియోజకవర్గంలో ఓటు వేయకుండా నిరసన తెలపడం.. ఆర్వో ఆఫీస్ ముందు నేలపై కూర్చోవడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. జగన్ నిర్ణయంతో పులివెందుల మున్సిపల్ ఎన్నికల చుట్టూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. జగన్ నిరసన డిమాండ్లపై ప్రభుత్వం ఎలా స్పందిస్తారనే దానిపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

డైరెక్ట్ గా జగన్ కాన్వాయ్ కే అడ్డం పడిన దస్తగిరి !





దస్తగిరి అంటే వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా జనాలకు తెలుసు. బెయిల్ మీద ఉంటూ ప్రస్తుతం పులివెందులలో ఉంటున్నాడు. అంతే కాదు వివేకా హత్య కేసులో అప్రూవర్ గా కూడా మారిపోయాడు. ఆ దస్తగిరి ఇపుడు ఏకంగా మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ కాన్వాయ్ కే అడ్డంగా తన స్కార్పియో వాహనాన్ని పెట్టడం అంటే ఇది సోషల్ మీడియాను ఊపేసే న్యూస్ గానే ఉందిపుడు. ఎక్కడ నుంచి వచ్చాడో ఏమో తెలియదు కానీ జగన్ కాన్వాయ్ కి అడ్డంగా తన స్కార్పియో ని పెట్టి దస్తగిరి దేరింగ్ గానే నిలిచాడు అంటున్నారు.

జెడ్ ప్లస్ కేటగిరీ :

ఇక చూస్తే వైసీపీ అధినేత జగన్ జెడ్ ప్లకేటగిరీలో ఉంటారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఆయనకు ఇది వీవీఐపీ హోదా అన్న మాట. ఆయనకు జెడ్ ప్లస్ కేటగిరీలో భద్రతా సిబ్బంది సంఖ్య 59 గా ఉంటుంది. జెడ్ ప్లస్ భద్రతను బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని ఎస్కార్ట్‌ను కూడా జగన్ కి ఉంటుంది. మరి ఇంత కట్టుదిట్టంగా ఉన్న ఒక మాజీ సీఎం కాన్వాయ్ కి అడ్డుగా దస్తగిరి తన స్కార్పియో పెట్టడం అంటే దీని మీదనే చర్చ సాగుతోంది. జగన్ హెలిపాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా భాకరాపురంలోని తన నివాసానికి వెళ్తుండగా ఆ దారి మధ్యలో దస్తగిరి స్కార్పియో అడ్డంగా నిలిపి ఉంచారు.

తీవ్ర ఉద్రిక్తతగా :

ఇక జగన్ కాన్వాయ్ కొంత సేపు దస్తగిరి స్కార్పియో కారణంగా ఆగిపోయింది. దీంతో పులివెందులలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఒక్కసారిగా ఆగ్రహించిన వైసీపీ అభిమానులు అంతా దస్తగిరి వాహానాన్ని చుట్టుముట్టారు. ఆ సమయానికి పోలీసులు వచ్చి దస్తగిరిని అక్కడ నుంచి పంపించివేశారు. అనంతరం జగన్ కాన్వాయ్ సాఫీగా ఆయన నివాసానికి చేరుకుంది.

ఇక దస్తగిరి జగన్ కాన్వాయ్ ఆగిన వెంటనే తన స్కార్పియో వాహనం నుంచి దిగి జగన్‌ను ఉద్దేశించి గట్టిగా కేకలు వేసినట్లుగా చెబుతున్నారు. అంతే కాదు ఆయన అక్కడ ఉన్న వైసీపీ నాయకులతో కూడా వాగ్వివాదానికి దిగాడని అంటున్నారు. ఒక్కసారిగా స్కార్పియోతో వచ్చి అడ్డం పడిన దస్తగిరి ఘటన

దారి తీసింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది పోలీసులు వెంటనే చొరవ తీసుకుని దస్తగిరిని అడ్డుకుని పక్కకు లాగేశారు. అసలే స్థానిక ఎన్నికలతో వేడెక్కిన పులివెందులలో ఈ ఘటన మరింత కాక పుట్టించింది. ఏకంగా పులివెందుల నడిరోడ్డుపై కాసేపు తీవ్ర గందరగోళం ఉద్రిక్త వాతావరణం దస్తగిరి స్కార్పియోతో సృష్టించాడు. అయితే ఆయన్ని కొందరు ఉసిగొల్పి ఇలా పంపించారు అని వైసీపీ నేతలు అంటున్నారు. జెడ్ ప్లస్ భద్రతతో ఉన్న జగన్ కాన్వాయ్ కి అడ్డం పడడం అన్నది మామూలు విషయం కాదని ఇది భద్రతా లోపం దీని మీద తాము ఫిర్యాదు చేస్తామని వైసీపీ నేతలు అంటున్నారు.

మమతతో దీప్కే భేటీ....
తెలుగు నాట కూడా సీజేపీ ?



సీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజిత్ దీప్కే తన వ్యూహాన్ని మార్చారు. సీజేపీ అంటే యువ సమూహంగా ఉంటూ వస్తున్న నేపథ్యంలో రాజకీయ నేతలను కూడా కలసి మరింత మద్దతుని కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన తొలుత కలిసింది పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీని. ఆమెతో దీప్కే సమావేశం అయి వర్తమాన రాజకీయాల గురించి చర్చించారు. యువత చేపట్టిన ఉద్యమాలకు మమత మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు చెప్పామని ఆయన అంటున్నారు. ఓట్ల చోరీ మీద విపక్షాలు తలపెట్టిన ర్యాలీకి ఆయనా సంఘీభావం ప్రకటించారు. అలాగే ఓట్ల చోరీ అంశం మీద సీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని కూడా స్పష్టం చేశారు.

అందరినీ కలుస్తారా :

ఇదిలా ఉంటే సీజేపీ ఇటీవల చేపట్టిన ఆందోళనలకు ఇండియా కూటమి పార్టీలతో పాటు దేశంలో తటస్థ పార్టీలు కూడా మద్దతు ఇచ్చాయి. ఈ క్రమంలో దీప్కే మొదట మమతను కలిసారు. మిగిలిన వారిని కూడా ఆయన కలుస్తారా అన్న చర్చ ఇపుడు సాగుతోంది. తెలుగు నాట చూస్తే తెలంగాణా నుంచి బీఆర్ఎస్ అలాగే ఏపీ నుంచి వైసీపీ కూడా సీజేపీకి మద్దతుగా నిలిచాయి. అంతే కాదు, సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన సమయంలోనూ ఆ పార్టీలు ట్వీట్లు చేసి అండగా నిలిచాయి. దానికి ప్రతిస్పందనగా దీప్కే కూడా ట్వీట్ చేసి మరీ థాంక్స్ చెప్పారు. ఇపుడు ఆయన వరసబెట్టి తమకు మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీల అధినేతలను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆయన తెలుగు రాష్ట్రాలలో పార్టీల అధినేతలను కూడా కలుస్తారా అన్న చర్చ అయితే సాగుతోంది.

జగన్ నోట కాక్రోచ్ :

ఇటీవల కాలంలో అంటే గత నాలుగైదు నెలలుగా జగన్ నోట కాక్రోచ్ అన్న మాట పదే పదే వినిపిస్తోంది. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ ఉద్యమం చేపట్టిన దగ్గర నుంచి ఆయన కాక్రోచ్ అని గట్టిగానే చెబుతూ వస్తున్నారు. ఇక సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను పోలీసులు అరెస్టు చేసినపుడు కూడా ట్వీట్ చేస్తూ ఇది అన్యాయం అని కూడా చెప్పారు. మరి అభిజిత్ దీప్కే కనుక రానున్న రోజులలో కలిసే నేతలలో జగన్ కూడా ఉన్నారా అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. ఇప్పటికే జగన్ పాలకుల తీరు మీద ఆగ్రహంతోనే కాక్రోచులు పుట్టుకుని వస్తాయని విమర్శిస్తున్నారు. తాజాగా పులివెందులలో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కూడా ఆయన ఇదే మాట అన్నారు. మరి కాక్రోచ్ అంటూ చెబుతున్న జగన్ ని సీజేపీ నేతలు కలిస్తే రాజకీయాల్లో అది సంచలనమే అవుతుందని అంటున్నారు.

తటస్థంగానే :

అయితే రాజకీయ పార్టీల నేతలను కలసినా తమ పంథా స్వతంత్ర్యంగా తటస్థంగా ఉంటుందని అభిజిత్ దీప్కే చెబుతున్నారు. కానీ సీజేపీ చేపట్టే ఉద్యమాలకు విపక్ష రాజకీయ పార్టీలు అలాగే ఆ పార్టీలకు సీజేపీ మద్దతు కొనసాగుతుందని తెలుస్తోంది. మరో వైపు చూస్తే జెన్ జీ యూత్ సపోర్ట్ కోసం సీజేపీకి విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో సీజేపీ నాయకుడు దీప్కే కలిసే నేతలను బట్టి సీజేపీతో వారికి ఉన్న బంధం మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని అంటున్నారు.

రాప్తాడుకు 20 మంది కౌన్సిలర్లు.. విద్యార్థుల్లో స్థైర్యం నింపిన మంత్రి నారా లోకేష్





అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన క్రూరమైన దాడి ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ప్రశాంత వాతావరణంలో చదువుకోవాల్సిన తరగతి గదిలోనే ఈ ఘటన జరగడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అయితే ఈ విషాద సమయంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి ప్రభుత్వం తరపున తీసుకున్న చర్యలు, అందించిన సహాయంపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి.గాయపడిన విద్యార్థిని ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం భావించింది. అనంతపురంలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం.. బాధితురాలికి అత్యున్నత స్థాయి వైద్యం అందించేందుకు బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. సమయం వృధా కాకుండా ఉండేందుకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి -గ్రీన్ కారిడార్- ఏర్పాటు చేయించి ఆసుపత్రికి త్వరగా చేర్చేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం వైద్య బృందం ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీలు పూర్తి చేసి చిన్నారి ఆరోగ్యాన్ని నిలకడగా ఉంచడంలో విజయం సాధించింది.కేవలం వైద్య సహాయానికే పరిమితం కాకుండా.. తోటి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై మంత్రి నారా లోకేష్ చూపిన ప్రత్యేక శ్రద్ధ అందరి దృష్టినీ ఆకర్షించింది. తమ కళ్లముందే జరిగిన ఘోరాన్ని చూసి భయపడిపోయిన పదో తరగతి విద్యార్థులతో పాటు 8, 9, 10 తరగతుల బాలికల ఇళ్లకు 20 మంది ప్రత్యేక కౌన్సెలర్ల బృందాన్ని పంపించారు. ప్రతి విద్యార్థి నివాసానికి వెళ్లి వారిలో ఆందోళనను తగ్గించి.. ఆత్మస్థైర్యం నింపేందుకు మానసిక నిపుణులు కృషి చేస్తున్నారు.

కళ్లముందు జరిగిన హింసాత్మక ఘటనతో భవిష్యత్తులో పిల్లలు బడికి రావడానికి భయపడకుండా ఉండాలనే దూరదృష్టితో ఈ ముందస్తు ఏర్పాట్లు చేశారు. --ఏ ఒక్క చిన్నారి కూడా భయంతో చదువుకు దూరం కాకూడదు-- అనే ఆలోచనతో లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా గొప్ప ప్రయత్నమని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు, విద్యావేత్తలు కొనియాడుతున్నారు. చిన్నారి కోలుకోవడానికి అందిస్తున్న అండతో పాటు.. తోటి పిల్లలకు కౌన్సెలింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడం గొప్ప విషయం.మరోవైపు నేరానికి ఒడిగట్టిన నిందితుడిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయడంతో పాటు కఠిన శిక్ష పడేలా చర్యలు వేగవంతం చేశారు. సంక్షోభ సమయంలో బాధితురాలి ప్రాణాలు కాపాడటం నుంచి ఇతర విద్యార్థుల మానసిక భద్రత వరకు ప్రతి అంశాన్నీ పర్యవేక్షించిన లోకేష్ పనితీరు ప్రశంసనీయం. ఈ ఘటన అనంతరం పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలను పెంచడంపై చర్చ ప్రారంభమైంది. అపరిచితులు పాఠశాలల్లోకి ప్రవేశించకుండా కఠినమైన నిబంధనలు అమలు చేయాలని.. పాఠశాలల వద్ద రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని నెటిజన్లు సూచిస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

మాకంటే మాకే.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లపై కర్చీఫ్‌లు!



తెలంగాణలో మళ్లీ ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఈ సారి గవర్నర్ కోటాలో ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. దీంతో మాకంటే మాకే అంటూ.. చాలా మంది నాయకులు క్యూ కట్టారు. అయితే.. రెండు రకాలుగా ఈ విషయంపై పార్టీ నేతలు దృష్టి పెట్టారు.

1) పార్టీ కోసం కష్టపడిన నాయకులు.

2) సామాజిక వర్గాల వారీగా నాయకుల ఎంపిక. ఈ రెండు అంశాలపైనా నాయకులు తర్జన భర్జన పడుతున్నారు.

ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని గత కొన్నాళ్లుగా డిమాండ్లు తెరమీదికి వచ్చాయి. అయితే.. మంత్రి వర్గంలో ఒకరిద్దరికి అవకాశాలు కల్పించారు. అయినప్పటికీ.. మెజారిటీ పరంగా తమ కు న్యాయం జరగడం లేదని ఆయా వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ స్థానాల్లో తమకు అవకాశం ఇవ్వాల్సిందేనని భీష్మిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం -ఓట్ చోరీ- వ్యవహారంపై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టడంతో ఈ అంశంపై ఇంకా దృష్టి పెట్టలేదు.ఇక, సీట్లను ఆశిస్తున్న వారిలో చాలా మంది కాంగ్రెస్ సీనియర్లే ఉండడం గమనార్హం. దాదాపు పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు, ముఖ్యంగా రేవంత్ రెడ్డి తరపున పార్టీలోకి వచ్చిన వారు కూడా ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఈ వ్యవహారం రాను రాను మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో మూడు సీట్లలో ఎస్సీ మాదిగలకు ఒకటి కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దొమ్మేటి సాంబయ్య ముందు వరుసలో నిలిచారు. అయితే..డిప్యూటీ సీఎం అనుచరుడిగా పేరున్న ప్రేతమ్ కూడా ఈ జాబితాలోనే ఉండడం గమనార్హం.

అలాగే.. కొందరు మాజీ ఎమ్మెల్యేలు కూడా ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్ తదితరులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరోవైపు ఒక్కసీటు కూడా తమకు కేటాయించరా? అంటూ.. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వేణుగోపాల్ కూడా తెరమీదికి వచ్చారు. అలానే.. ఇతర నాయకులు కూడా పట్టు బడుతున్నారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చకు దారితీసింది. బీసీ కోటాలో అనిల్, కైలాష్, జగదీశ్వర్, జక్కని అనితలు సై అంటున్నారు. మొత్తంగా ఉన్న మూడు స్థానాలకు దాదాపు 30 మందికి పైగా నాయకులు తలపడుతుండడం గమనార్హం.

సీమలో ఉద్రిక్తం...పల్నాడులో హై టెన్షన్ !



ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు రాయలసీమలో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించాయి. మొత్తం రాయలసీమ నాలుగు ఉమ్మడి జిల్లాలలోనూ పోలింగ్ సందర్భంగా పలు చోట్ల తీవ్ర స్థాయిలో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పులివెందుల అయితే అట్టుడికింది, జమ్మలమడుగులో సైతం బాహా బాహీగా వైసీపీ టీడీపీ బీజేపీ వర్గాలు తలపడ్డాయి. కడపలో అనేక చోట ఘర్షణలు జరిగాయి. పులివెందుల ఈసారి మొత్తం వేడెక్కించేలా పరిస్థితులు ఏర్పడ్డాయి. అనేక వాహనాలు ధ్వంసం అయ్యాయి. అలాగే పోలీసులు పెద్ద ఎత్తున మోహరించినా ఇరు వర్గాల వైపు నుంచి రాళ్లు రువ్వుకోవడాలు పరస్పరం తలపడడం వంటి సంఘటనకు అనేకం చోటు చేసుకున్నాయి.

ఓటు కోసం అంటూ :

పులివెందులలో తమకు ఓటు వేయాలని ఉందని కానీ అవకాశం లేదని పలువురు మహిళలు పోలీసులను అడుగుతున్న దృశ్యాలు చానళ్ళలో కనిపించాయి. అయితే పరిస్థితి చక్కబట్టాక ఓటుకు చాన్స్ ఇస్తామని పోలీసులు చెబుతున్నా దొంగ ఓట్లు వేస్తున్నారు అందుకే అడ్డుకుంటున్నారు అని వైసీపీ నేతలు ఆరోపించారు. మరో వైపు చూస్తే వైసీపీ అధినేత జగన్ పులివెందులలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్నవి ఎన్నికలు కానే కావని అన్నారు. అయితే వైసీపీ నేతలే ఉద్రిక్త పరిస్థితులను సృష్టించారని పులివెందుల టీడీపీ నేత బీటెక్ రవి విమర్శించారు.

ఆర్వో ఆఫీస్ వద్ద జగన్ నిరసన :

ఇక తమ ఏజెంట్లను ఎవరినీ పోలింగ్ బూతులలోకి వెళ్లనీయడం లేదని ఆరోపిస్తూ వైఎస్ జగన్ ఏకంగా పులివెందుల ఆర్వో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలపడం విశేషం. మొత్తం 70 మంది వైసీపీ ఏజెంట్లతో కలిసి అక్కడే బైఠాయించారు. ఆర్వో శ్రీనివాస్, ఆర్డీవో చిన్నయ్యతో మాట్లాడిన జగన్ తన ఏజెంట్లను ఎలా అడ్డుకుంటారు అని ప్రశ్నించారు. పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఎందుకు లేవని ఆయన నిలదీశారు. అధికారులు మౌనంగా ఉంటారా లేక చర్యలు తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. ఒక మాజీ సీఎం నియోజకవర్గంలో ఈ పరిస్థితులేంటని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పల్నాడులో టెన్షన్ :

మరో వైపు పల్నాడు జిల్లాలో టెన్షన్ వాతావరణంతోనే పోలింగ్ సాగింది. అక్కడ మాజీ ఎమ్మెల్యేలు వైసీపీ నేతలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహా కీలక నేతలను పోలీసులు ముందస్తుగా హౌజ్ అరెస్ట్ చేశారు. దాంతో వైసీపీ నేతలు తమ వారిని పోలింగ్ బూతులలోకి అనుమతించడం లేదని విమర్శించారు. పోలీసులే అడ్డుకుంటున్నారని స్వేచ్ఛగా పోలింగ్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. దాంతో పల్నాడులో ఇరు వర్గాల మధ్యన ఘర్షణలు చోటు చేసుకోవడం జరిగింది.

ప్రశాంతంగానే :

అయితే ఉత్తరాంధ్రా ఉభయగోదావరి కోస్తాంధ్రాలో మాత్రం పోలింగ్ ప్రశాంతంగా సాగింది. విశాఖలో అయితే చాలా కూల్ గా పోలింగ్ సాగడం విశేషం. అధికార విపక్ష నేతలు ఎక్కడా ఎటువంటి రెచ్చగొట్టే చర్యలు కానీ మాటలు కానీ లేకుండా పోలింగ్ లో పాలు పంచుకున్నారు. ఇదే తీరున విజయనగరం శ్రీకాకుళంతో పాటు గోదావరి జిల్లాలలో పోలింగ్ సాఫీగా సాగింది. అలాగే విజయవాడలో కూడా పోలింగ్ చాలా ప్రశాంతంగా సాగడం విశేషం.

బాలయ్య కూతురు అన్ని అనుమానాలు పటాపంచలు చేసింది.. సర్ ప్రైజ్ ఇచ్చేసింది..



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విశాఖపట్నం మేయర్ పదవికి ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది. రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన.. ఆర్థికంగా.. సామాజికంగా ప్రాధాన్యమున్న గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పగ్గాలు దక్కించుకోవడం ప్రతి రాజకీయ పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకం. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల వేళ విశాఖ రాజకీయాల్లో పదవుల పోటీని మించిన ఒక ఆసక్తికరమైన.. సానుకూల పరిణామం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

టీడీపీ తరపున విశాఖ మేయర్ అభ్యర్థిగా ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న ముక్కా శ్రావణి పేరును అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి వచ్చి పార్టీ కోసం శ్రమించిన శ్రావణికి ఈ అవకాశం రావడం స్థానిక నేతల్లో.. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అయితే దీనికంటే ముందు ఈ స్థానంపై ఎంపీ భరత్ భార్య, నందమూరి బాలకృష్ణ కుమార్తె నందమూరి తేజస్విని పోటీ పడతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీనిపై ప్రత్యర్థి పార్టీల నుంచి కూడా రకరకాల విమర్శలు.. వ్యాఖ్యలు వినిపించాయి. కానీ శ్రావణి పేరు ఖరారు కావడంతో ఆ ప్రచారాలన్నింటికీ ఒకేసారి తెరపడింది.ఈ క్రమంలో నందమూరి తేజస్విని తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్థానిక ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా విశాఖపట్నం వచ్చిన తేజస్విని.. కేవలం ఓటు వేయడానికే పరిమితం కాలేదు. మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణిని స్వయంగా కలసి.. ఆమెకు తన పూర్తి మద్దతును తెలపడమే కాకుండా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో ఎంపీ భరత్ కూడా పాల్గొని శ్రావణికి భరోసానిచ్చారు. వీరి మధ్య జరిగిన ఆత్మీయ సంభాషణకు సంబంధించిన వీడియోలు.. ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. ఈ ఘటనను కేవలం ఒక మర్యాదపూర్వక కలయికగా మాత్రమే చూడలేం. రాజకీయాల్లో పదవుల కోసం అంతర్గత పోటీలు.. వైరుధ్యాలు ఉండటం సహజం. కానీ పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా పనిచేస్తున్న క్షేత్రస్థాయి నాయకులకు అవకాశం వచ్చినప్పుడు, అగ్ర నాయకత్వపు కుటుంబ సభ్యులే స్వయంగా ముందుకు వచ్చి అండగా నిలవడం చాలా అరుదైన దృశ్యం. పదవి తనకే దక్కాలనే పట్టుదల కంటే పార్టీ కోసం శ్రమించిన అభ్యర్థికి దక్కిన అవకాశాన్ని గౌరవించి ప్రోత్సహించడం తేజస్విని వ్యక్తిత్వంలోని ప పరిణతిని ఎత్తిచూపుతోందని పలువురు కొనియాడుతున్నారు.ఈ పర్యటన ద్వారా తేజస్విని తెలుగుదేశం పార్టీ కేడర్‌కు ఒక స్పష్టమైన రాజకీయ సందేశాన్ని పంపారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ.. పార్టీ శ్రేణుల శ్రమకు విలువ ఇవ్వడమే అసలైన రాజకీయం అని నిరూపించిన ఈ ఘటన.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని.. ఐక్యతను నింపింది. రాబోయే జీవీఎంసీ ఎన్నికల వేళ ఈ పరిణామం టీడీపీ శ్రేణులను మరింత బలోపేతం చేస్తుందనడంలో సందేహం లేదు.

25 ఏళ్లలో ప్రకృతి ఎంత మారిపోయింది.. సీతాకోకచిలుకలే కనిపించకుండా పోతున్నాయా?

ఒకప్పుడు తోటల్లో, పొలాల్లో ఎక్కడ చూసినా రంగురంగుల సీతాకోకచిలుకలు సందడి చేస్తూ కనిపించేవి. కానీ కాలం మారే కొద్దీ ఆ సుందర దృశ్యాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల వల్ల సీతాకోకచిలుకల మనుగడ తీవ్ర ప్రమాదంలో పడిందని తాజా శాస్త్రీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. పచ్చదనం తగ్గడం, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడటంతో ఈ రంగుల రెక్కల జీవులు కనుమరుగైపోతున్న తీరుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

25 ఏళ్లలో 24 శాతం తగ్గిన జాతులు:

శాస్త్రవేత్తలు జరిపిన తాజా పరిశోధనల ప్రకారం 1995 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా సీతాకోకచిలుకల జాతుల సంఖ్య ఏకంగా 24 శాతం తగ్గిపోయిందట. ఇక గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఉష్ణోగ్రతలు నిరంతరం పెరుగుతుండటంతో దాదాపు 80 శాతం సీతాకోకచిలుకల జాతులు తమ సహజ నివాస ప్రాంతాలను వదిలివేసి వేరే ప్రాంతాలకు తరలిపోతున్నాయని గుర్తించారు. ఈ మార్పు పర్యావరణ సమతుల్యతకు పెద్ద ప్రమాదకర సంకేతంగా మారింది.

సమాచారం లేని ఉష్ణమండల దేశాలు:

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ గణాంకాలు ఎక్కువగా యూరప్, నార్త్ అమెరికా దేశాల పరిశోధనల నుంచే సేకరించబడ్డాయి. అయితే భారతదేశం వంటి ఉష్ణమండల దేశాల్లో విభిన్న రకాల సీతాకోకచిలుకల జాతులు అత్యధికంగా ఉంటాయి. కానీ మన దేశాల్లో వీటి మనుగడపై సరైన పర్యవేక్షణ, సరైన డేటా లేకపోవడం వల్ల ఇక్కడ వాటికి జరుగుతున్న నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేయలేకపోతున్నామని నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మానవ తప్పిదాల వల్ల ఆవాసాల విధ్వంసం:

ఇది కేవలం వాతావరణ మార్పుల సమస్య మాత్రమే కాదు, మనిషి ప్రకృతి పట్ల ప్రవర్తిస్తున్న తీరుకు ఒక ప్రత్యక్ష హెచ్చరిక. విపరీతంగా చెట్ల నరికివేత, కాంక్రీట్ అడవుల పెంపకం, పచ్చదనం క్షీణించడం మరియు క్రిమిసంహారకాల వాడకం వల్ల సీతాకోకచిలుకల సహజ ఆవాసాలు ధ్వంసమవుతున్నాయి. ఇక మన అవసరాల కోసం ప్రకృతిని విచ్ఛిన్నం చేయడం వల్ల ఈ సున్నితమైన జీవులు తమ ఉనికిని కోల్పోతున్నాయి.

ప్రకృతిలో వస్తున్న అసమతుల్యతకు సంకేతం:

గడిచిన 25 ఏళ్లలో మన చుట్టూ ఎంత పెద్ద మార్పు వచ్చిందో ఒక్కసారి గమనిస్తే ఆశ్చర్యం వేస్తుంది. పంటల పరాగసంపర్కంలో సీతాకోకచిలుకల పాత్ర చాలా కీలకమైనది. అభివృద్ధి పేరుతో పచ్చదనాన్ని, ప్రకృతిని కోల్పోతే ఆ ప్రభావం నేరుగా మానవాళిపైనే పడుతుంది. ఇక సీతాకోకచిలుకలు అదృశ్యం కావడం అనేది ప్రకృతి వ్యవస్థ దెబ్బతింటోందనడానికి స్పష్టమైన హెచ్చరిక.ఇక మొత్తానికి చూస్తే, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మరియు మానవ చర్యలు సీతాకోకచిలుకల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇక ఇప్పటికైనా మనం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, మొక్కలను పెంచడానికి తగిన చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్ తరాలు ఈ అందమైన సీతాకోకచిలుకలను కేవలం పుస్తకాలు, ఫోటోల్లోనే చూడాల్సిన పరిస్థితి వస్తుంది..

టార్గెట్ 350 : హ్యాట్రిక్ సీఎంగా యోగి నిలుస్తారా ?



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. దేశంలో ఎంతో ప్రత్యేకమైన రాష్ట్రం. ఎందుకంటే అతి పెద్ద రాష్ట్రం. ఇప్పటికే ఉత్తరాఖండ్ అని వేరు చేసినా ఇంకా సైజ్ లో బిగ్ స్టేట్ గానే ఉంది. అక్కడ 402 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఇన్ని అసెంబ్లీ సీట్లు ఉన్నది మరో రాష్ట్రం లేదు. అలాగే 80 ఎంపీ సీట్లు ఉన్నది కూడా ఒక్క యూపీలో మాత్రమే. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ లో రెండు సార్లు గెలిచి సత్తా చాటిన బీజేపీ హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అందుకోసం అతి పెద్ద టార్గెట్ ని ముందు పెట్టుకుని మరీ సాగుతోంది. ఈసారి ఎన్నికల్లో 350 సీట్లు గెలిచి తీరాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. దాని కోసం తెర వెనక కసరత్తుని ముమ్మరం చేసింది.

విపక్షానికి అంతే :

మొత్తం అసెంబ్లీలో 350 సీట్లు బీజేపీనే గెలవాలి అనుకుంటే విపక్షానికి 52 మాత్రమే వదిలేసినట్లు అన్న మాట. 2024 లోక్ సభ ఎన్నికల్లో 38 దాకా ఎంపీ సీట్లను గెలుచుకున్న సమాజ్ వాదీ పార్టీని మరీ తక్కువగా బీజేపీ చూస్తోందా లేక తమ బలం ఇంకా పెరిగిందని అంచనా వేసుకుంటోందా తెలియదు కానీ బీజేపీ మాత్రం బిగ్ నంబర్ మీద మోజు అయితే పెంచుకుంది. ఇక వెనక్కి వెళ్ళి చూస్తే 2017లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ యూపీలో గెలుచుకున్న అసెంబ్లీ సీట్లు 325. అందులో బీజేపీ ఒంటరిగా 312 అసెంబ్లీ సీట్లను గెలుచుకుంది. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షాలుగా ఉన్న అప్నా దళ్ (ఎస్) 9, సుహెల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ 4 గెలుచుకున్నాయి. ఇక 2022 కి వచ్చేసరికి బీజేపీ యూపీలో గెలుచుకున్న అసెంబ్లీ సీట్లు 255. మిత్రులతో కలిపి 273 సీట్లు సాధించింది. మరి 2022 నాటికే 52 సీట్లు తగ్గిపోయిన బీజేపీ కూటమి ఇపుడు అదనంగా మరో 77 సీట్లను కోరుకుంటోంది అంటే గెలుపు ధీమా ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది అంటున్నారు.

సాధ్యమేనా :

ముచ్చటగా మూడోసారి బీజేపీ యూపీ ఎన్నికల బరిలోకి దిగుతోంది. పదేళ్ళ పాలన తరువాత సహజంగానే యాంటీ ఇంకెంబెన్సీ ఉంటుంది. దానికి తోడు ప్రత్యర్థి పార్టీ ఎస్పీ బాగానే పుంజుకుందని అంటున్నారు. 2024లో ఎక్కువ ఎంపీ సీట్లతో పాటు లేటెస్ట్ గా మోడీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్పీ అభ్యర్థి గెలిచి బీజేపీకి షాక్ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ కూడా యూపీలో బలం పుంజుకుంటోంది. ఇలా చూస్తే కనుక ఎస్పీ కాంగ్రెస్ సహా ఇతర పార్టీల కూటమి బలంగానే బీజేపీని ఢీ కొట్టనున్నాయి. దీంతో ఈసారి బీజేపీ 402కి 200 ప్లస్ గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా రికార్డు అన్న పరిస్థితి ఉంది. కానీ బీజేపీ 350 అని టార్గెట్ పెట్టుకుంది. మరి యోగీ ఆదిత్యనాథ్ మీద నమ్మకమా లేక ఎస్పీని ఎలాగైనా వీక్ చేయవచ్చు అన్న ధీమానా అన్నది అయితే చూడాల్సి ఉంది. ఇక మూడోసారి కూడా ఎలాగైనా బీజేపీని యోగి గెలిపిస్తే మాత్రం బీజేపీలో మోడీ తరువాత ప్లేస్ కచ్చితంగా యోగీదే అవుతుందని అంటున్నారు. ఆయన భావి ప్రధాని అభ్యర్థిగా కూడా ఉంటారని అంటున్నారు.

అంగారకుడిపై 410 కోట్ల ఏళ్ల క్రితమే నీరు.. అరుదైన ఉల్కతో బయటపడ్డ కీలక రహస్యం!



అంగారక గ్రహం ఒకప్పుడు ఎలా ఉండేది? అక్కడ నదులు, సరస్సులు ఉండేవా? జీవం మనుగడకు అనుకూల పరిస్థితులు ఉన్నాయా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతున్న శాస్త్రవేత్తలకు తాజాగా ఓ అరుదైన ఉల్క కీలక ఆధారాలను అందించింది. మాలిలోని టెఘూజా ఉప్పు మైదానంలో 2022లో ఎనిమిది ముక్కలుగా లభించిన ఈ ఉల్కకు టెఘూజా 001 (ఎnస్త్రఘ్ఘుఓఘ 001) అని పేరు పెట్టారు. దాదాపు 800 గ్రాముల బరువున్న ఈ గులాబీ రంగు శిల అంగారక గ్రహం నుంచి భూమికి చేరినదిగా పరిశోధకులు గుర్తించారు. ఇది కనీసం 410 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడినట్లు తేల్చారు. భూమిపై గుర్తించిన అత్యంత పురాతనమైన మూడు మార్స్ ఉల్కల్లో ఇది ఒకటి.

నాసా పరిశోధనలో ఏమి తేలింది?

నాసా నిధులతో పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు ఈ ఉల్కలోని జిర్కాన్ స్ఫటికాలను పరిశీలించారు. యురేనియం–లెడ్ డేటింగ్‌తో పాటు రుబీడియం–స్ట్రాన్షియం విశ్లేషణ ద్వారా దాని వయసును అంచనా వేశారు. ఈ ఫలితాలు ఉల్క కనీసం 4.1 బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని సూచించాయి. ఈ పరిశోధన ఫలితాలు సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

అంగారకుడిపై నీటి ఆనవాళ్లు

ఈ ఉల్కలోని ఖనిజాలు ఒకప్పుడు అంగారకుడి లోపలి పొరల్లో మాగ్మా చల్లబడి గట్టిపడటం వల్ల ఏర్పడినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత భూగర్భంలో ప్రవహించిన నీరు ఈ శిలలోని ఖనిజాలతో చర్య జరిపి వాటి స్వరూపాన్ని మార్చినట్లు పరిశోధకులు గుర్తించారు. అంటే సుమారు 410 కోట్ల సంవత్సరాల క్రితమే అంగారకుడి లోతైన క్రస్ట్‌లో నీరు ఉన్నట్లు ఆధారాలు లభించాయి. జూన్ 2026లో సైన్స్ అడ్వాన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం కూడా ఈ ఉల్కలోని నీటి ఆనవాళ్లు, హైడ్రోజన్ ఐసోటోపులపై కీలక వివరాలను వెల్లడించింది.

ఎందుకు ప్రత్యేకం?..

ఇప్పటివరకు భూమిపై లభించిన చాలా మార్స్ ఉల్కలు అంగారకుడి ఇటీవలి భౌగోళిక చరిత్రకు సంబంధించినవే. కానీ టెఘూజా 001 గ్రహం ఏర్పడిన తొలి దశల్లోని క్రస్ట్ గురించి తెలుసుకునే అరుదైన అవకాశాన్ని కల్పిస్తోంది. అంగారకుడి దక్షిణ ప్రాంతంలోని కొన్ని శిలలతో దీని ఖనిజ కూర్పు సరిపోలడం మరో విశేషం. భవిష్యత్తులో ఈ ఉల్కపై మరిన్ని పరిశోధనలు చేస్తే గ్రహంపై నీరు ఎలా ప్రవహించింది? వాతావరణం ఎలా మారింది? నీరు అంతరిక్షంలోకి ఎలా కోల్పోయింది? వంటి ప్రశ్నలకు సమాధానాలు దొరికే అవకాశం ఉంది.

ఉల్కతో ప్రయోజనం..

శాస్త్రీయంగా దీని విలువ చాలా ఎక్కువ. అంగారకుడిపై గతంలో జీవం మనుగడకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయా అనే అంశాన్ని పరిశోధించడానికి ఇది సహకరిస్తుంది. భవిష్యత్తులో మార్స్‌పై చేపట్టే అంతరిక్ష పరిశోధనలు, నమూనాల సేకరణకు కూడా ఈ అధ్యయనం దిశానిర్దేశం చేయవచ్చు.

అయితే ఈ ఉల్కలో నీటి ఆనవాళ్లు ఉన్నంత మాత్రాన అంగారకుడిపై జీవం ఉండేదని నిర్ధారణ కాలేదు. జీవం ఉన్నట్లు ఎలాంటి ప్రత్యక్ష ఆధారాలూ ఈ పరిశోధన వెల్లడించలేదు. ఇది జీవం ఉనికిని నిరూపించిన ఆవిష్కరణ కాదు.. జీవానికి అనుకూల పరిస్థితులు ఎలా ఉండేవో అర్థం చేసుకునేందుకు దోహదపడే కీలక శాస్త్రీయ ఆధారం మాత్రమే. టెఘూజా 001 ఒక సాధారణ రాయి కాదు. కోట్ల ఏళ్ల క్రితం అంగారకుడి భౌగోళిక చరిత్రను తనలో దాచుకున్న అరుదైన సహజ నమూనా. అందుకే పరిశోధకులు దీనిని అంగారకుడి చరిత్రను అర్థం చేసుకునే రోసెట్టా స్టోన్ గా చెబుతున్నారు.

జ్యోతిష్యండఆరోగ్యం: వ్యాధులకు కారణం నవగ్రహాలే.. ఏ వ్యాధి ఏ గ్రహం వల్ల వస్తుంది..!



ప్రతి మానవుడు ఏదో ఒక సమయంలో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటాడు. ప్రస్తుతం.. వ్యాధులు లేనివారు ప్రపంచంలో లేరనే చెప్పాలి. అయితే జ్యోతిష్యం ప్రకారం మనిషి చేసిన పాపకర్మల ఆధారంగా వ్యాధులు పట్టి పీడిస్తాయని పురాణాల ద్వారా తెలుస్తుంది.

మనిషి అనారోగ్యాలకు.. వ్యాధులు రావడానికి వారు చేసిన పాప కర్మల ఆధారంగా జాతక చక్రంలోని గ్రహాలు కారణమవుతాయని జ్యోతిష్య శాస్త్రం ద్వారా తెలుస్తుంది. అందుకే పూజలు.. పునస్కారాలు.. దానాలు మొదలగు వాటి ద్వారా వాటి తీవ్రతను తగ్గించుకుంటాం. సిద్ద నాగార్జున తంత్రం ప్రకారం.. ఏ గ్రహం ఎలాంటి వ్యాధులను కలుగజేస్తుందో తెలుసుకుందాం...!

ఒక్కోసారి ఎన్నిమందులు వాడినా కొన్ని వ్యాధులు తగ్గవు. ఇటువంటి పరిస్థితిలో ఆ వ్యాధి కారకమైన గ్రహాన్ని సంతృప్తిపరిచిన ఎడల .. ఆ వ్యాధికి వాడిన మందులు పని చేస్తాయని పండితులు చెబుతున్నారు. ముందు గ్రహాలకు దానం ఇవ్వాలి . అప్పటికి ఫలితం లేకుంటే తీవ్రతని బట్టి అభిషేకం నిర్వహించాలి. ఇంకా ఫలితం రాకుంటే జపం చేయించాలి. ఇంకా ఫలితం ఇవ్వకుంటే హోమం నిర్వహించాలి. ఇందులో ఏది అన్నది ఆ గ్రహ దోషం , వ్యాధి తీవ్రతని బట్టి ఉంటుంది. ఉదాహరణకు చూడండి.. కరోనా సమయంలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. మరి కోట్లాది మంది ప్రాణాలతో బయటపడ్డ దాఖలాలు కూడా ఉన్నాయి. అంటే వారు గతంలో చేసిన దానాల వలన వారు రక్షించబడ్డారని జ్యోతిష్య శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పురాణాల ప్రకారం ఏ వ్యాధికి ఏ గ్రహం కారణమో తెలుసుకుందాం. . .

గురుడు, బుధుడు: సన్నిపాత జ్వరం, టైఫాయిడ్?, విషజ్వరం
గురుడు, శుక్రుడు : కామెర్లు
సూర్యుడు: రాచ కురుపు, ఎలర్జీ
శని: మలేరియా, డెంగ్యూ, చికెన్? గున్యా లాంటి విష జ్వరాలు
కుజుడు: అతిసారం , విరోచనాలు
బుధుడు, శని , కేతువు : జీర్ణకోశంలో మంట, పుల్లటి తేన్పులు, పసుపు రంగులో విరేచనాలు ,మలంలో జిగురు లేదా శ్లేష్మం పడటం, జీర్ణక్రియ మందగించడం, వాంతులు
కుజుడు , రాహువు: పైల్స్,బ్లీడింగ్ పైల్స్
శని: అజీర్ణం
కుజుడు: కలరా వ్యాధి
శుక్రుడు, కుజుడు, రాహువు:క్షయవ్యాధి
శని, బుధుడు,కేతువు: ఉబ్బసం, అస్తమా, శ్వాశకోస సమస్యలు
శుక్రుడు : బ్రీతింగ్ సమస్య, గుండె సమస్యలు, మెదడుకు వెళ్లే నరాల్లో సమస్యలు,శ్వాసనాళాల్లో కఫం
శుక్రుడు,రాహువు,చంద్రుడు,శని : బైపోలార్ డిజార్డర్ , వేగవంతమైన ఆలోచనలు, జన్యుపరమైన సమస్యలు, మెదడు పనితీరులో మార్పులు,ఒత్తిడి, సైకోగా ప్రవర్తించడం
సూర్యుడు,శని, కుజుడు: ధనుర్వాతం,బాక్టీరియాల వల్లే కలిగే వ్యాధులు
శని: పక్షవాతం
కుజుడు,శని: ఫుడ్? పాయిజన్? వల్ల కలిగే వ్యాధులు, చల్లని లక్షణాలు,గొంతు మంట,నొప్పి కండరాలు,దగ్గు, గ్యాస్? సమస్యలు,వికారం,తీవ్రమైన కడుపు నొప్పి,మెదలో వాపు,శ్వాస ఆడకపోవడం
బుధుడు,కేతువు : మూగతనం
శని,శుక్రుడు: రుమటాయిడ్ ఆర్థరైటిస్
శని : ఆహారం జీర్ణంకాకపోవడం, వాత సమస్యము, కీళ్ల నొప్పులు, కాళ్లు--చేతులు బిగుసుకుపోవడం, నిద్రలేవడంతోనే నరాల సమస్యలు, ఒళ్లు నొప్పులు, అలసట, శరీర బరువు తగ్గడం
బుధుడు,కేతువు,కుజుడులు: మశూచి
శని: చెవుడు
కుజుడు,రాహువు : తలనొప్పి
సూర్యుడు,గురుడు: గర్భస్రావం

సమాధుల సాక్షిగా దీపావళి సంబరాలు..కరీంనగర్ కార్ఖానాగడ్డలో ప్రత్యేక సంప్రదాయం

ఊరంతా దీపాల వెలుగులు.. ఇళ్లల్లో దీపావళి పండుగ సందడి. కానీ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్‌లోని కార్ఖానాగడ్డలో మాత్రం దీపావళి వేడుకలు శ్మశానంలో జరుగుతాయి. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇదే అక్కడి ప్రత్యేక సంప్రదాయం గురించి తెలుసుకుందాం. . !



శ్మశానవాటికలో సమాధులకు ముస్తాబు

దీపావళి పండుగకు ముందే శ్మశానవాటికలోని సమాధులను శుభ్రం చేసి, రంగులు వేసి ముస్తాబు చేస్తారు. దీపావళి రోజు కుటుంబ సభ్యులంతా అక్కడికి చేరుకుంటారు. పూలు, దీపాలతో సమాధులను అలంకరిస్తారు. తమ ఆత్మీయులకు ఇష్టమైన వంటకాలను తీసుకొచ్చి సమర్పిస్తారు. దీపాలు వెలిగిస్తూ, కుటుంబ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పండుగ జరుపుకుంటారు. కొన్ని కుటుంబాలు బాణసంచా కూడా కాలుస్తాయి. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు సైతం ఈ సంప్రదాయంలో పాల్గొనేందుకు స్వస్థలానికి చేరుకుంటారు. తమకు జన్మనిచ్చి, పెంచి పెద్దచేసినవారిని మరచిపోకుండా పండుగ రోజున వారి సమాధుల వద్ద గడపడం తమకు ఎంతో ప్రత్యేకమని స్థానికులు చెప్తున్నారు.

కరీంనగర్ నగరంలోని కార్ఖానగడ్డ, కాశ్మీర్‌గడ్డ, ఆదర్శ్‌నగర్, సవరన్ స్ట్రీట్ పరిధిలోని హిందూ శ్మశాన వాటికల్లో ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయి. పూర్వీకుల సమాధుల సాక్షిగా కొన్నేళ్లుగా సంబరాలు జరుపుకుంటున్నారు.

నైవేద్యాల సమర్పణ

దీపావళి రోజు సాయంత్రం కుటుంబ సమేతంగా కొత్త బట్టలు ధరించి ఇక్కడికి వస్తారు. తమ పెద్దలకు ఇష్టమైన రకరకాల వంటకాలు, పిండివంటలు , పండ్లను సమాధుల వద్ద నైవేద్యంగా పెడతారు. కొన్ని కుటుంబాలలో చనిపోయిన వారు జీవితకాలంలో ఇష్టపడిన ప్రత్యేక వస్తువులను కూడా అక్కడ ఉంచి పూజిస్తారు.

ప్రతి సమాధిపై మట్టి ప్రమిదలతో దీపాలు, కొవ్వొత్తులను వెలిగిస్తారు. చీకటి పడిన తర్వాత పిల్లలు, పెద్దలు కలిసి సమాధుల మధ్యే టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ అర్ధరాత్రి వరకు ఆనందంగా గడుపుతారు. మొదట్లో ఒక నిర్దిష్ట సామాజిక వర్గానికే పరిమితమైన ఈ ఆచారం, ఇప్పుడు మరికొన్ని వర్గాలకూ విస్తరించింది. ఏటా వేలాది మంది ఈ వేడుకల్లో పాల్గొంటుండటంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా శ్మశాన వాటికల వద్ద ప్రత్యేక లైటింగ్, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేశారు. చనిపోయిన వారు దేవుడి రూపంలో తమను ఆశీర్వదిస్తారని, తమ ఎదుగుదలకు కారణమైన పెద్దలను పండుగ రోజున గుర్తుచేసుకోవడమే అసలైన దీపావళి అని స్థానిక ప్రజలు నమ్ముతారు. బంధం అంటే బతికున్నంత వరకే కాదు... మరణించిన తర్వాత కూడా జ్ఞాపకాల రూపంలో కొనసాగుతుందని ఈ సంప్రదాయం చాటుతోంది. దీపావళి అంటే కరీంనగర్‌లో మాత్రం ఓ ప్రత్యేక సంప్రదాయం కనిపిస్తుంది. ఇళ్లలోనే కాదు శ్మశానాల్లోనూ దీపాలు వెలుగుతాయి. సమాధులపై పూలు విరబూస్తాయి. పూర్వీకుల జ్ఞాపకాలు మనసులను తడుముతాయి.

సాంకేతిక వెలుగుల్లో సంప్రదాయ దీపాలు.. స్మార్ట్ లైటింగ్, డిజిటల్ గ్రీటింగ్స్



దీపావళి అంటేనే దీపాల వెలుగులు... టపాసుల మోతలు... ఆనందాల సందడి! కానీ ఆ ఆనందం పర్యావరణానికి, మన ఆరోగ్యానికి హాని కలిగించకూడదన్న ఆలోచన ఇప్పుడు ప్రజల్లో పెరుగుతోంది. పెరుగుతున్న వాయు కాలుష్యం.. భరించలేని శబ్ద కాలుష్యం నేపథ్యంలో సంప్రదాయ వేడుకలకు పర్యావరణ స్పృహను జోడిస్తున్నారు. మట్టి ప్రమిదలు వెలిగిస్తూ.. రసాయన రంగులకు దూరంగా ఉంటూ తక్కువ శబ్దం, తక్కువ కాలుష్యంతో దీపావళి జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యంగా నగరవాసుల్లో పర్యావరణహిత దీపావళిపై అవగాహన పెరుగుతోంది.

పురాణ గాథ నుంచి నేటి స్మార్ట్ లైటింగ్, డిజిటల్ గ్రీటింగ్స్ వరకు దీపావళి వేడుకలు కాలానుగుణంగా కొత్త రూపాలను సంతరించుకుంటున్నాయి.హైదరాబాద్‌లో దీపావళి వేడుకల కోసం యాప్, వాయిస్ కంట్రోల్, ఆటోమేషన్ సదుపాయాలున్న స్మార్ట్ లైటింగ్ ప్రస్తుతం ట్రెండింగ్‌గా మారింది. సంప్రదాయ ప్రమిదలతోపాటు, మొబైల్ ఫోన్ ద్వారా రంగులు మార్చుకునే ఎల్ఈడీ స్ట్రిప్స్, స్మార్ట్ బల్బులు పండుగ శోభను మరింత పెంచుతున్నాయి. దీపావళి ఇంటి అలంకరణ కోసం వివిధ రకాల లైటింగ్ ప్యాటర్న్స్ డిజిటల్‌గా కంట్రోల్ చేసుకునే సదుపాయం ఉంది.స్మార్ట్ బల్బులు, కనెక్టెడ్ ల్యాంప్స్, విప్రో, ఫిలిప్స్ వంటి బ్రాండ్ల స్మార్ట్ బల్బులను గూగుల్ అసిస్టెంట్ లేదా అలెక్సా వాయిస్ కమాండ్స్ ద్వారా ఆపరేట్ చేయొచ్చు. పూజగదికి వెచ్చని పసుపు రంగు, లివింగ్ రూమ్‌కు వైబ్రెంట్ కలర్స్ సెట్ చేసుకోవచ్చు. ఇంటికి లేదా అపార్ట్‌మెంట్‌కు సొంతంగా లైటింగ్ అమర్చడం కష్టమైతే, హైదరాబాద్‌లో హోమ్ డెకరేషన్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ప్లాస్టిక్ తోరణాలు, సింథటిక్ వస్తువులకు బదులుగా మామిడి ఆకులు, బంతిపూల దండలు, కాగితపు క్రాఫ్ట్స్?తో ఇళ్లను అలంకరించుకోవడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా తగ్గుతాయి.

గ్రీన్ క్రాకర్స్

సాధారణ టపాసులను కాల్చడం వల్ల వచ్చే విపరీతమైన పొగ, రసాయన కాలుష్యాన్ని తగ్గించడానికి గ్రీన్ క్రాకర్స్ ఉత్తమ ప్రత్యామ్నాయం. ఇవీ సాధారణ టపాసుల కంటే 30 నుంచి 35 శాతం తక్కువ కాలుష్య కారకాలను విడుదల చేస్తాయి. ఈ క్రాకర్స్ పై కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ లోగో, క్యూఆర్ కోడ్ ఉంటాయి.

గ్రీన్ క్రాకర్స్ తక్కువ శబ్దంతో, సల్ఫర్, నైట్రోజన్ ఆక్సైడ్?లు లేకుండా పేలుతాయి. తెలంగాణ ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం సాధారణ బాణసంచా కంటే గ్రీన్ క్రాకర్స్ వాడకానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

మట్టి ప్రమిదలు

మట్టి ప్రమిదల్లో ఆవు నెయ్యి లేదా నువ్వుల నూనె వాడటం వల్ల గాలి శుద్ధి అవుతుంది. స్థానిక కుమ్మరులు తయారుచేసే ప్రమిదలు కొనడం ద్వారా వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుంది. శిల్పారామం, ఆర్గానిక్ సంతలతోపాటు రాష్ట్రంలోని ప్రధాన మార్కెట్లలో స్థానిక కుమ్మరులు తయారుచేసిన మట్టి ప్రమిదలు ముమ్మరంగా అమ్ముడవుతున్నాయి.

ప్రకృతిసిద్ధ రంగులతో రంగోలి

ఇంటి ముందు వేసే ముగ్గులలో రసాయన రంగులను వాడటం వల్ల నేల కలుషితం అవుతుంది. దీనికి బదులుగా సహజ రంగులైన పసుపు, కుంకుమ, బియ్యం పిండి, కాఫీ పొడి, ఎండబెట్టిన రోజా, చామంతి, బంతి పూల రెక్కలను ఉపయోగించి వినూత్నమైన ముగ్గులు వేయొచ్చు.పండుగ మరుసటిరోజు ఈ పూలను మొక్కలకు ఎరువుగా కూడా ఉపయోగించొచ్చు.

నోరూరించే పిండివంటలు

దీపావళి పండుగ అంటేనే నోరు ఊరించే పిండివంటలు, రకరకాల మిఠాయిల సమాహారం. తెలంగాణలో కజ్జికాయలు, కాజాలు, అరిసెలు, బాదుషాలను పండుగ పిండివంటలుగా చేస్తుంటారు. మోతీచూర్, బూందీ లడ్డూలు లక్ష్మీ పూజ నైవేద్యానికి ఎంతో శ్రేష్ఠం. జీడిపప్పు, చక్కెరతో చేసే కాజు బర్ఫీ పండుగ రోజుల్లో బంధుమిత్రులకు బహుమతిగా ఇవ్వడానికి బెస్ట్? చాయిస్.

తెలంగాణపెట్టుబడులు

శుద్ధమైన నెయ్యితో నోట్లో వేస్తే వెన్నలా కరిగిపోయేలా చేసే మైసూర్ పాక్ పండుగ టేబుల్‌పై ప్రత్యేకంగా నిలుస్తుంది. తీపి పదార్థాలతోపాటు సమతుల్యత కోసం తెలంగాణ ఇళ్లలో కారంగా ఉండే మురుకులు, చెక్కలు, కొబ్బరి గారెలు వంటి కరకరలాడే స్నాక్స్ కూడా తయారుచేస్తారు.

దివాలీ స్పెషల్ మెగా కార్నివాల్

హైదరాబాద్ నగరంలోని మై హోం త్రిదశలో దివాలీ స్పెషల్ మెగా కార్నివాల్ నిర్వహించారు. ఈ కార్నివాల్?లో షాపింగ్, ఫుడ్, ఫన్ గేమ్స్, ఫెస్టివ్ గేమ్స్ తో నగరవాసులు మర్చిపోలేని మధుర అనుభూతులను సొంతం చేసుకున్నారు.

ఫ్రీ మెహందీతో యువతులు సందడి చేశారు. కూకట్ పల్లిలోని ఇండస్ ఒన్ సిటీలో నవంబర్1న దివాలీ స్పెషల్ కార్నివాల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్నివాల్?లో ఫెస్టివ్ షాపింగ్, ఫన్, ఫ్యాషన్, సెలెబ్రేషన్స్?తో సందడి చేశారు. అష్టలక్ష్మి దేవాలయంలో దీపావళి సందర్భంగా ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తున్నారు.

ఏఐ శుభాకాంక్షలు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో మీ పేరు లేదా మీ బ్రాండ్ పేరుతో కూడిన 3డి అవతార్‌లు, చార్మినార్ లేదా హుస్సేన్ సాగర్ వంటి హైదరాబాద్ ల్యాండ్‌మార్క్‌ల నేపథ్యం, వెలిగే ప్రమిదలతో కూడిన అద్భుతమైన డిజిటల్ శుభాకాంక్షలను ఏఐ టూల్స్ ద్వారా క్షణాల్లో క్రియేట్ చేయొచ్చు.

టాప్ డిజిటల్ బహుమతులు

డిజిటల్ గిఫ్ట్ కార్డ్‌లు, ఈ-వోచర్లు, షాపింగ్, జువెలరీ, ట్రావెల్ కేటగిరీల్లో ప్రముఖ బ్రాండ్ల డిజిటల్ వోచర్లను ఈమెయిల్ లేదా వాట్సాప్ ద్వారా క్షణాల్లో పంపొచ్చు. రోజువారీ జీవితంలో ఉపయోగపడే

డిజిటల్ గాడ్జెట్లు కూడా దీపావళి బహుమతులుగా ట్రెండ్ అవుతున్నాయి. వైర్‌లెస్ ఇయర్‌బడ్స్, పవర్ బ్యాంకులు, బ్లూటూత్ స్పీకర్లు, స్మార్ట్ వాచ్‌లు, ఫిట్‌నెస్ ట్రాకర్లు, అలెక్సా స్మార్ట్ స్పీకర్లు లభిస్తున్నాయి. హైదరాబాద్?లోని అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, పెద్ద బజార్లలో రంగురంగుల ఎల్ఈడీ లైట్లు, ఆటోమేటిక్ స్మార్ట్ లైటింగ్ సిస్టమ్స్‌ను ఉపయోగిస్తున్నారు. వ్యాపారులు లక్ష్మీ పూజ సమయంలో సాంప్రదాయ ఖాతా పుస్తకాలతోపాటు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలను పూజించి నూతన ఆర్థిక సంవత్సరానికి శ్రీకారం చుడతారు. దీపావళి పండుగ నాడు మన ఆనందం ప్రకృతికి భారంగా మారకూడదు.. భావితరాలకు కాలుష్యాన్ని వారసత్వంగా ఇవ్వకూడదు! సీడ్ బాంబ్స్ బహుమతులుదీపావళికి స్వీట్లు, ప్లాస్టిక్ వస్తువులను గిఫ్ట్‌లుగా ఇచ్చే బదులు ఇండోర్ ప్లాంట్లు, ఔషధ మొక్కలు లేదా సీడ్ బాంబ్స్ (విత్తన బంతులు) బహుమతిగా ఇవ్వడం ఒక కొత్త ట్రెండ్. బాణసంచా కాల్చి పర్యావరణానికి నష్టం చేసే బదులు, ఈ విత్తన బంతులను నాటడం ద్వారా భవిష్యత్తుకు పచ్చదనాన్ని కానుకగా ఇవ్వవచ్చునంటున్నారు హైదరాబాద్? పర్యావరణ శాస్త్రవేత్తలు.

దీపావళి సిటీ సెలబ్రేషన్స్

లాడ్ బజార్, బేగమ్ బజార్ ప్రాంతాలు దీపావళికి కావాల్సిన సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, మట్టి ప్రమిదలు, పూజ సామాగ్రి కొనుగోళ్లతో ఈ మార్కెట్లు కిటకిటలాడతున్నాయి. సిటీలోని శిల్పారామం, సండే సోల్ సాంట, పాప్‌స్టాప్ హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ప్రత్యేక దీపావళి ఎగ్జిబిషన్లు నగరవాసులను ఆకట్టుకుంటున్నాయి. హుస్సేన్ సాగర్ తీరం వెంట బాణసంచా వెలుగులు, చార్మినార్ పరిసర ప్రాంతాలు దీపాలతో మెరిసిపోతున్నాయి.

త్వరగా నిద్రపట్టడం లేదా.. అయితే ఈ చిట్కాలు పాటించండి..



:పూర్వ కాలంలోని జనాలకు ఇట్టా మంచం ఎక్కరో లేదో.. అట్టా నిద్రపోతారు. ఒక్కోసారి నిద్ర ముంచుకొస్తుంది. అలాంటప్పుడు ఆలస్యం చేయకుండా బెడ్డేక్కేస్తారు.అలా కనీసం8 గంటలు నిద్రపోయేవారు.. అందుకేనేమో మరి అప్పటి వాళ్లు ఎలాంటి అలుపు.. సొలుపు లేకుండా.. వందేళ్లకు పైగా జీవించేవారు. కాని ఇప్పటి యూత్? రోజుకు కనీసం రెండు గంటలు కూడా నిద్రపోవడం లేదు. మారిన జీవన పరిస్థితుల్లో మంచి నిద్ర కరువైపోయింది. ఆహారపు అలవాట్లు, పనివేళలు నిద్రను దూరం చేస్తున్నాయి. దీని వల్ల మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతాయి. నిద్ర లేమి ప్రస్తుతం ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది. నిద్రలేమితో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు.-ఈ సమస్య నుంచి బయట పడటానికి రకరకాల మందులను కూడా వాడుతున్నారు. అయితే నిద్రలేమి సమస్య గురించి పరిశోధకులు కొన్ని చిట్కాలను సూచిస్తున్నారు. వాటిని పాటిస్తే తప్పకుండా హాయిగా నిద్రపోవచ్చని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

వయస్సుపెరిగే కొద్ది నిద్రలేమి సమస్యతో బాధపడే వారి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. నిద్ర పట్టకపోవడానికి కేవలం నిద్రలేమి సమస్య మాత్రమే కారణం కాకుండా మధుమేహం లాంటి అనారోగ్య సమస్యలు కూడా కారణం కావచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఎనిమిది గంటలు నిద్రపోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అయితే అతి నిద్ర, తక్కువ నిద్ర కూడా రెండు ఆరోగ్యానికి మంచివి కావని పలు అధ్యయనాల్లో రుజువైంది.ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడాన్ని తక్కువ నిద్ర అంటారు. 10 గంటలకన్నా ఎక్కువ నిద్రపోతే అతినిద్ర అని అంటారు. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివి కావు. నిద్రలేమి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. దీనికి సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన 153 అధ్యయనాల్లో వేలమంది పాల్గొన్నారు. ఇందులో చాలా మంది నిద్రలేమితో మధుమేహం, రక్తపోటు, గుండెపోటు, ఊబకాయం, గుండె సంబంధిత వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చాయని అన్నారు.

యుక్తవయస్సు వారు రాత్రులు ఆలస్యంగా నిద్రపోవడం వల్ల అది మధుమేహానికి దారితీస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. నిద్రలేమితో రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించే సామర్థ్యం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా నిద్రలేమి రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని దీంతో ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.పడుకునే ముందు: పడుకునే ముందు సులభంగా నిద్ర పట్టాలంటే పుస్తకం చదవడం, స్నానం చేయడం, ధ్యానం చేయడం లాంటివి చేయడం చేయాలి. కాలేజీ, స్కూల్ లో చదువుకునే సమయాల్లో మనకు పుస్తకం తెరవగానే నిద్ర కమ్ముకొచ్చేస్తుంది. ఇప్పుడు కూడా అదే పరిస్థితి రావచ్చు. ఒకసారి ట్రై చేసి చూడండి.

ఫోన్ కంప్యూటర్ వాడకం: నిద్రపోయే ముందు కంప్యూటర్, ఫోన్లను ఎక్కువగా ఉపయోగించవద్దు. వాటి నుంచి వెలువడే బ్లూ లైట్ వల్ల కళ్లు దెబ్బతినే ప్రమాదం ఉంది. పడుకునే కొన్ని నిమిషాల ముందు ఫోన్ లేదా కంప్యూటర్ వాడకూడదు. కొందరు చీకట్లో ఫోన్, కంప్యూటర్లను ఆపరేట్ చేస్తూ ఉంటారు. ఇది కంటికి మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అంతే కాకుండా నిద్రను కూడా ఇది దూరం చేస్తుంది.


వ్యాయామం: నిద్రపోయే ముందు బ్రీతింగ్ వ్యాయామం వంటివి చేయడం వల్ల నిద్ర త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రతి రోజు ఉదయం గంట వ్యాయామం చేయడం వల్ల శరీరం అలసిపోతుంది. రోజు పనులన్నీ పూర్తి చేసుకుని రాత్రి భోజనం చేయడం వల్ల శరీరం అలసిపోయి త్వరగా నిద్రపడుతుంది.తియ్యని పదార్థం: ఒక గ్లాస్ పాలల్లో కాస్త చెక్కర వేసుకొని తాగడం వల్ల హాయిగా నిద్ర పడుతుంది. తీయటి పదార్థాలు నిద్రను ప్రేరేపించేందుకు ఉపకరిస్తాయి. దీంతో నిద్ర త్వరగా పడుతుంది. ప్రతిరోజు చెక్కర తీసుకోవడం కూడా శరీరానికి ఆరోగ్యకరం కాదు అనే విషయాన్ని మాత్రం మరిచిపోవద్దు.

తరచూ అలసటగా ఉంటోందా.. ఈ చిన్న మార్పులతో దూరం చేసుకోవచ్చు!

అలసిపోయినట్టుగా ఉండటానికి పెద్ద సమస్యలేవీ ఉండకపోవచ్చన్న నిపుణులు

డీహైడ్రేషన్ నుంచి కూల్ డ్రింకుల దాకా సమస్యకు కారణం

కొన్ని మార్పులు చేసుకుంటే జోష్ వస్తుందని వెల్లడి



:కొందరు ఆహారం బాగానే తీసుకున్నా, మిగతా అన్నీ బాగానే ఉన్నా.. బాగా డల్ గా ఉంటారు. ఎప్పుడూ అలిసిపోయినట్టుగా కనిపిస్తుంటారు. దానికి కారణం పెద్ద పెద్ద వ్యాధులు, అనారోగ్య సమస్యలేమీ కాకపోవచ్చు. మన నిత్య జీవన శైలిలోని కొన్ని అలవాట్లే దీనికి కారణం కావొచ్చని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. చూడటానికి అవి చాలా సింపుల్ గానే కనిపించినా.. వాటి ప్రభావం ఎక్కువగానే ఉంటుందని హెచ్చరిస్తున్నారు. వాటిని మార్చుకుంటే.. ఎప్పుడూ యాక్టివ్ గా ఉండవచ్చని చెప్తున్నారు. అవేమిటో చూద్దామా..

డీహైడ్రేషన్..

చూడటానికి చిన్నగానే కనిపిస్తుంది. కానీ సమయానికి నీళు తాగకపోతే.. శరీరంలో తగిన స్థాయిలో నీళ్లు లేకపోతే.. విపరీతంగా నిస్సత్తువ ఆవహిస్తుంది. దాహంగా అనిపించినప్పుడు తాగుతాం కదా అని అనుకోవద్దని.. డీహైడ్రేషన్ అప్పటికే మొదలై, మనం డల్ గా అవడం మొదలైన తర్వాత దాహంగా అనిపిస్తుందని యూనివర్సిటీ ఆఫ్ కనెక్టికట్ పరిశోధకులు చెప్తున్నారు. ముఖ్యంగా మహిళలకు ఈ సమస్య ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

నోరు తెరుచుకుని నిద్రపోయినా..

కొందరు రాత్రిపూట నోరు తెరుచుకుని నిద్ర పోతుంటారు. ఇది శరీరం డీహైడ్రేషన్ అవడానికి దారి తీస్తుందని వైద్య నిపుణులు చెప్తున్నారు. లేదా ఏవైనా శ్వాస సమస్యలు ఉన్నాయని అర్థమని వివరిస్తున్నారు. ఇది శరీరానికి తగిన విశ్రాంతి లేకుండా చేసి.. అలసటను పెంచుతుందని అంటున్నారు. వీలైతే శ్వాస ఎక్సర్ సైజులు చేస్తే.. ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చని వివరిస్తున్నారు.

శరీరంలో ఐరన్ లోపం..

మన శరీరంలో ఐరన్ లోపం ఉంటే.. శరీరం నిస్సత్తువగా ఉంటుందని వైద్య నిపుణులు చెప్తున్నారు. పైకి బాగానే కనబడినా, ఇతర ఆరోగ్య సమస్యలేవీ పెద్దగా లేకున్నా.. అలసటగా అనిపిస్తుంటే ఐరన్ లోపం అయి ఉంటుందని వివరిస్తున్నారు. తగిన ఆహారం తీసుకుంటే.. ఐరన్ శరీరానికి అంది శక్తివంతం అవుతుందని స్పష్టం చేస్తున్నారు.

కాఫీలు, టీలు, కూల్ డ్రింకులు..

ఇక అతిగా కాఫీలు, టీలు తాగే అలవాటు.. కాసేపు శరీరాన్ని ఉత్సాహంగా ఉంచినా తర్వాత ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా నిద్రకు ఐదారు గంటల ముందు నుంచీ.. అంటే సాయంత్రం నాలుగు, ఐదు గంటల తర్వాతి నుంచి కాఫీ, టీలు, కెఫీన్ కూల్ డ్రింకులకు దూరంగా ఉండాలని స్పష్టం చేస్తున్నారు. అవి శరీరం పూర్తి విశ్రాంతి తీసుకోలేకుండా చేసి.. అలసటను పెంచుతాయని అంటున్నారు.

ఆల్కాహాల్ అలవాటు..

ముందు రోజు రాత్రి తాగిన ఆల్కాహాల్.. ఆ తర్వాతి రోజు కూడా ఎఫెక్ట్ చూపిస్తుందని నిపుణులు చెప్తున్నారు. ఆల్కాహాల్ వల్ల గాఢ నిద్ర కాకుండా.. మగత నిద్ర పడుతుందని, శరీరానికి పూర్తి విశ్రాంతి లభించని అంటున్నారు. అందుకే మరునాడు పొద్దంతా తీవ్ర అలసటగా ఉంటుందని వివరిస్తున్నారు.

కదలకుండా కూర్చుండటం, ఎక్సర్ సైజ్ లేకపోవడం..

ఎక్కువ సేపు కదలకుండా కూర్చుండిపోవడం, శరీరానికి తగినంత వ్యాయామం లేకపోవడం వల్ల.. శరీరంలో మెటబాలిజం తగ్గిపోతుందని వైద్య నిపుణులు చెప్తున్నారు. ఇది శరీరాన్ని శక్తి విహీనం చేస్తుందని.. ఏ చిన్న పని చేసినా అలసిపోతారని స్పష్టం చేస్తున్నారు. అందుకే తరచూ లేచి నడవటం, వ్యాయామం చేయడం, ఇంటి పనులు, ఇతర పనులు చేయడం మంచిదని సూచిస్తున్నారు.

పిల్లలు ఇలా ప్రవర్తిస్తుంటే... అర్థం ఏమిటో తెలుసా?

ప్రతి ఇంట్లో పిల్లలు అల్లరి చేయడం సాధారణమే...

పిల్లల అల్లరిని నియంత్రించడానికి తల్లిదండ్రులు కోప్పడటమూ తెలిసిందే...

కొందరు తల్లిదండ్రుల తీరును బట్టి పిల్లలు ఎలా ప్రవర్తిస్తారనేది తేల్చి చెబుతున్న మానసిక నిపుణులు



పిల్లలు అన్నాక అల్లరి చేయడం మామూలే. చాలా మంది తల్లిదండ్రులు పిల్లల అల్లరిని కట్టడి చేయడానికి ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే మరీ తిట్టడం, కొట్టడం వరకు వెళుతుంటారు. అయితే, ఇలా తిట్టడం, కొట్టడం వల్ల పిల్లల ప్రవర్తనలో కొన్ని రకాల మార్పులు వస్తాయని పిల్లల మానసిక నిపుణులు చెబుతున్నారు. అత్యంత కఠినం (స్ట్రిక్ట్)గా వ్యవహరించే వారి పిల్లల్లో ప్రమాదకరమైన ప్రవర్తన అలవడుతుందని హెచ్చరిస్తున్నారు. పిల్లలపై తీవ్ర ఒత్తిడి, కఠినంగా వ్యవహరిండం వల్ల ఈ కింది లక్షణాలు ఏర్పడుతాయని సూచిస్తున్నారు.

పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య

పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తూ ఉంటే... పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య తలెత్తుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్వేగాలను నియంత్రణలో ఉంచుకోలేకపోతారని... ఉన్నట్టుండి కోపగించుకోవడం, గట్టిగా అరవడం వంటి లక్షణాలు పెరిగిపోతాయని స్పష్టం చేస్తున్నారు.

అన్నీ దాచిపెట్టే అలవాటు

తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తే... వారికి భయపడి అన్ని విషయాలను దాచిపెట్టే అలవాటు పెంచుకుంటారని నిపుణులు చెబుతున్నారు. మంచి అయినా, చెడు అయినా ఓపెన్ గా చెప్పడానికి ఇష్టపడని వ్యక్తులుగా మారతారని స్పష్టం చేస్తున్నారు.

ఎదురుతిరిగే మనస్తత్వం

పిల్లలపై తీవ్రంగా ఒత్తిడి పెడితే, రూల్స్ పెడుతూ ఉంటే... ఎదురుతిరగడం, ఎదురు ప్రశ్నించడం మొదలవుతుందని నిపుణులు తేల్చి చెబుతున్నారు. తమ జీవితంపై పెత్తనం ఏమిటనే స్థాయికి ఇది చేరవచ్చని హెచ్చరిస్తున్నారు.

ఆత్మవిశ్వాసం లేమి...

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం లోపిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల పిల్లలను తరచూ తిట్టడం, చెప్పినట్టు వినడం లేదని, ఆశించినట్టుగా చదవడం లేదని అతిగా ఒత్తిడి చేయడం మంచిది కాదని స్పష్టం చేస్తున్నారు.

మానసికంగా ఆందోళన(యాంగ్జైటీ)కి లోనవడం...

ఏవైనా చిన్న తప్పులు చేసినా తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించడం వల్ల పిల్లలు తీవ్ర మానసిక ఆందోళనకు (యాంగ్జైటీ)కి లోనవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేర్కొంటున్నారు.

ఎవరితోనూ కలవలేకపోవడం...

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లలు ఎవరితోనూ కలవక, ఒంటరితనాన్ని ఇష్టపడేవారిగా ద


తయారవుతారని నిపుణులు చెబుతున్నారు. స్నేహితులనూ దూరం చేసుకుంటారని, భవిష్యత్తులో ఇంట్రావర్టులుగా మారతారని హెచ్చరిస్తున్నారు.

ప్రోత్సాహం లేక వెనుకబడిపోవడం

తరచూ ఇది చేయలేదు, అది చేయలేదు, సరిగా చదవడం లేదంటూ తీవ్రంగా ఒత్తిడి చేసే తల్లిదండ్రుల వల్ల పిల్లల్లో మోటివేషన్ లేకుండా పోతుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు ప్రోత్సాహం కరవై దేనిపైనా దృష్టిపెట్టక వెనుకబడిపోతుంటారని హెచ్చరిస్తున్నారు.

వైభవ్ లేకపోతే టీమిండియా ఓపెనింగ్ పరిస్థితి ఇదేనా?..

మళ్లీ చేతులెత్తేసిన అభిషేక్, సంజు!



హైదరాబాద్ పెన్ పవర్: హమిల్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న నిర్ణయాత్మక ఐదో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్లు తీవ్రంగా నిరాశపరిచారు. కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ (1), సంజు శాంసన్ (10 బంతుల్లో 10 రన్స్) ఆదిలోనే పెవిలియన్‌కు చేరి జట్టును మరోసారి కష్టాల్లోకి నెట్టేశారు.

వరుసగా విఫలమవుతున్న ఓపెనర్లు:

ఆక్లాండ్ వేదికగా జరిగిన నాలుగో మ్యాచ్‌లో 260 పరుగుల భారీ లక్ష్య ఛేదనలోనూ అభిషేక్ (27), సంజు (4) తక్కువ స్కోర్లకే వెనుదిరిగిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో భారత్ ఏకంగా 87 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. ✓ (నవంబర్ 1, ఆదివారం) హమిల్టన్‌లోనూ పవర్‌ప్లేలోనే ఓపెనర్లు విఫలమవడంతో మిడిలార్డర్‌పై తీవ్రమైన ఒత్తిడి పడింది.

వైభవ్ సూర్యవంశీని ఎందుకు పక్కనబెట్టారు?:

ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజు శాంసన్ వరుసగా వైఫల్యాలు చెందడం మరోసారి 15 ఏళ్ల వయసున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంశాన్ని తెరపైకి తెచ్చాయి. ఇషాన్ కిషన్ గాయం కారణంగా దూరమైనప్పుడు 2, 3 టీ20లలో ఆడిన ఈ టీనేజ్ సెన్సేషన్.. అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. మూడో మ్యాచ్‌లో అభిషేక్‌తో కలిసి రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి 45 పరుగులు చేశాడు. అయినప్పటికీ, ఇషాన్ కిషన్ జట్టులోకి రాగానే వైభవ్‌ను మళ్లీ బెంచ్‌కే పరిమితం చేయడంపై విమర్శలు వస్తున్నాయి.

భారత్ బౌలర్లపై విరుచుకుపడ్డ కివీస్.. 3-2తో సిరీస్ ముగింపు

ఐదో టీ20లో భారత్‌పై కివీస్ ఘన విజయం

ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపు

భారత్ స్కోరు 191/8

ఇషాన్ కిషన్ 61 పరుగులు, శ్రేయస్ అయ్యర్ అర్ధశతకం

రెండు ఓవర్లు మిగిలుండగానే విజయాన్ని అందుకున్న కివీస్

సీఫర్ట్ 93, ఫిలిప్స్ 65 నాటౌట్



ఐదో టీ20లోనూ భారత జట్టుకు నిరాశే ఎదురైంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ అద్భుతంగా ఆడి భారత్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. లక్ష్యాన్ని న్యూజిలాండ్ 18 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలి మూడు మ్యాచ్ ల్లో వరుస విజయాలతో భారత్ ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, చివరి రెండు మ్యాచ్ ల్లోనూ న్యూజిలాండ్ నెగ్గడంతో, ఈ ఐదు మ్యాచ్ ల సిరీస్ లో భారత్ ఆధిక్యం 3-2కి తగ్గింది.

నేటి మ్యాచ్ విషయానికొస్తే.. భారత్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ (61; 32 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు), శ్రేయస్ అయ్యర్ (50; 23 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు అర్ధశతకాలతో ఆకట్టుకున్నారు. నమన్ ధీర్ 33, నితీశ్ కుమార్ రెడ్డి 22 పరుగులు చేశారు. అయితే మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. నాథన్ స్మిత్, బ్లెయిర్ టిక్నర్ రెండేసి వికెట్లు తీశారు.

192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్‌కు టిమ్ సీఫర్ట్ (93; 50 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లు), గ్లెన్ ఫిలిప్స్ (65 నాటౌట్; 38 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుత విజయాన్ని అందించారు. డారిల్ మిచెల్ 29 పరుగులతో రాణించాడు. సీఫర్ట్-మిచెల్ జోడీ రెండో వికెట్‌కు 73 పరుగులు జోడించగా, సీఫర్ట్-ఫిలిప్స్ జంట మూడో వికెట్‌కు 86 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, నితీశ్ కుమార్ రెడ్డి ఒక్కో వికెట్ తీశారు. సీఫర్ట్-ఫిలిప్స్ ధాటికి భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. మరో రెండు ఓవర్లు మిగిలుండగానే కివీస్ లక్ష్యాన్ని అందుకుంది.

ఇషాన్ కిషన్ అరుదైన ఘనత.. సూర్యకుమార్ రికార్డు తెరమరుగు!



టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో ఈ ఘనత అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 32 బంతుల్లో 61 పరుగులు చేసి జట్టు స్కోరు పెరగడంలో కీలక పాత్ర పోషించాడు.

సూర్యకుమార్ రికార్డు బద్దలు

2022లో టీమిండియా మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 31 ఇన్నింగ్స్‌ల్లో 1,164 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఇదే భారత రికార్డుగా ఉంది. ఇషాన్ ఈ ఏడాది 37 ఇన్నింగ్స్‌ల్లో 1,220 పరుగులు చేసి ఆ రికార్డును అధిగమించాడు. ఐదో టీ20కి ముందు అతడి ఖాతాలో 1,159 పరుగులు ఉన్నాయి. సూర్య రికార్డును అధిగమించడానికి మరో ఆరు పరుగులు అవసరం కాగా.. ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఆ మైలురాయిని చేరుకున్నాడు.

ప్రపంచ జాబితాలో నాలుగో స్థానం

ఒక క్యాలెండర్ ఏడాదిలో టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ ప్రస్తుతం నాలుగో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రియా ఆటగాడు కరణ్‌బీర్ సింగ్ 1,488 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ 1,326 పరుగులతో రెండో స్థానంలో, బహ్రెయిన్ ఆటగాడు ఫయాజ్ అహ్మద్ 1,251 పరుగులతో మూడో స్థానంలో ఉన్నారు. టెస్టు హోదా కలిగిన దేశాల ఆటగాళ్లలో ఇషాన్ రెండో స్థానంలో నిలిచాడు.

2 వేల పరుగుల మైలురాయి

ఇదే మ్యాచ్‌లో ఇషాన్ అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల పరుగుల మైలురాయిని కూడా అందుకున్నాడు. బంతుల పరంగా ఈ ఘనత సాధించిన మూడో వేగవంతమైన భారత ఆటగాడిగా నిలిచాడు. ఇషాన్ 1,345 బంతుల్లో ఈ పరుగులు పూర్తి చేశాడు. అభిషేక్ శర్మ 1,024 బంతుల్లో, సూర్యకుమార్ యాదవ్ 1,164 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నారు.

గాయాన్ని అధిగమించి మెరుపులు

ఈ సిరీస్‌లో ఇషాన్‌కు ఆరంభం ఆశించిన స్థాయిలో లేదు. ఆడిన తొలి మ్యాచ్‌లో ఒక పరుగు, నాలుగో టీ20లో సున్నాకే వెనుదిరిగాడు. కుడి తొడ కండరాల గాయంతో మధ్యలో రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చివరి మ్యాచ్‌లో అర్ధశతకంతో మెరిసి రెండు కీలక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.

అంతర్జాతీయ వేడుకల్లో ఇండియన్ హారర్ మేజిక్!

ప్రపంచవ్యాప్తంగా హలోవీన్ వేడుకల జోరు మొదలైన నేపథ్యంలో థ్రిల్ పంచే భయానక చిత్రాలను ఇష్టపడే సినీ ప్రియుల కోసం కొన్ని ప్రత్యేకమైన సినిమాలు క్యూ కట్టాయి. సాధారణంగా హలోవీన్ అనగానే విదేశీ దెయ్యాల కథలు గుర్తుకు వస్తాయి. కానీ ఈసారి భారతీయ క్లాసిక్స్ నుంచి హాలీవుడ్ భయానక చిత్రాల వరకు అన్నీ కలిపి పర్ఫెక్ట్ వాచ్‌లిస్ట్ సిద్ధమైంది. భయంతో వెన్నులో వణుకు పుట్టించే అగ్రశ్రేణి చిత్రాల విశేషాలు ఏంటో చూద్దాం.





ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సింది తెలుగు, హిందీ ప్రేక్షకులను ఆకట్టుకున్న -తుంబాడ్-. దురాశ నేపథ్యంలో సాగే పీరియాడిక్ హారర్ డ్రామా ప్రేక్షకులను ఓ సరికొత్త భయానక ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. అలాగే రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన -భూత్-చిత్రం గురించి చెప్పాల్సిన పని లేదు. అజయ్ దేవగన్, ఊర్మిళ జంటగా నటించిన ఈ సైకలాజికల్ హారర్ సినిమా విడుదలైన రోజుల్లో సంచలనం సృష్టించింది.కామెడీతో పాటు భయన్ని పంచే ప్రియదర్శన్ చిత్రం -బూల్ బులయ్యా- ఎప్పటికీ ఎవ్వర్ గ్రీనే. అక్షయ్ కుమార్, విద్యాబాలన్ అద్భుత నటనతో చిత్రం క్లైమాక్స్ ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తుంది. అలాగే బిపాసా బసు నటించిన -రాజ్- బాలీవుడ్‌లో హారర్ జోనర్‌కు సరికొత్త ఊపు తెచ్చింది. ఊటీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ ప్రేమకథాత్మక భయానక చిత్రం నాటి యువతను విపరీతంగా ఆకట్టుకుంది. వీటితో పాటు టెలివిజన్ వేదికగా భయపెట్టే డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రం -13దీ- కూడా ఈ జాబితాలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మాధవన్ హీరోగా నటించిన ఈ చిత్రంలో టీవీలో వచ్చే సీరియల్ నిజ జీవితంలో జరగడం అనే యూనిక్ పాయింట్ ప్రేక్షకులను కట్టపడేస్తుంది.హాలీవుడ్ నుంచి -ది కంజురింగ్- , -హెరిడిటరీ- వంటి సినిమాలు నిజమైన దెయ్యాల అన్వేషణ, ప్రయోగాల ఆధారంగా భయానక అనుభూతిని ఇస్తాయి. ఇటీవలి కాలంలో వచ్చిన అజయ్ దేవగన్ -షైతాన్-, మమ్ముట్టి నటించిన బ్లాక్ అండ్ వైట్ పీరియడ్ హారర్ డ్రామా -భ్రమయుగం- సినిమాలు కూడా ఈ జాబితాలో చేరి ప్రేక్షకులను అబ్బురపరుస్తున్నాయి. మూఢనమ్మకాలు, చేతబడులు, పురాణాల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రాలు హలోవీన్ రాత్రిని మరింత ఉత్కంఠభరితంగా మారుస్తున్నాయి. విదేశీ చిత్రాలకే పరిమితం కాకుండా మన దేశీయ సంస్కృతి, పురాణాలు .. అతీంద్రియ శక్తుల ఆధారంగా తెరకెక్కిన అద్భుతమైన 10 హారర్ సినిమాలను హలోవీన్ రాత్రిలో వీక్షించడం ద్వారా సరికొత్త థ్రిల్‌ను ఆస్వాదించవచ్చు. ప్రేమికులకు ఈ చిత్రాలు మంచి అనుభూతిని ఇస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965